రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి
• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

2


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


అగ్రికల్చర్ డిప్లమా లో గోల్డ్ మెడల్ సాధించిన సంస్థాన్ నారాయణపురం మండల విద్యార్థి

3

సూర్యాపేట | గురువారం | 05-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 193 | పేజీలు: 4 | వెల: రూ.1/-



# వరద ప్రాంతాల్లో అంబులెన్సులు

• ప్రతి గ్రామ సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్
• ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసరాలు
• చనిపోయిన వారిని గుర్తించి కుటుంబాలకు అప్పగింత
• లోకేశ్‌కు బుడమేరు రక్షణ బాధ్యతల పర్యవేక్షణ
• మంత్రులు,అధికారులు, కలెక్టర్లతో సిఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్

అమరావతి,సెప్టెంబర్4( నిజం చెపుతాం న్యూస్ )

వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్‌లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరఫునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు కూరగాయలు అందజేయాలి. ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారాన్ని ప్రభుత్వం తరఫున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలి. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలని చంద్రబాబు తెలిపారు. మరోవైపుఅకాల వర్షాలు వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో బుడమేరుకు గండ్లు పడిన ప్రదేశంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు అధికారులు ఉపక్రమించారు. కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరుకి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. 200 మీటర్ల మేర గండ్లు పడడంతో కవులూరు, ఈలప్రోలు రాయనపాడు, సింగినగర్ మీద బుడమేరు విరుచుకుపడింది. వరద ఉధృతి తగ్గడంతోఇరిగేషన్ అధికారులు గండ్లను పూడుస్తున్నారు. గండ్లు పడడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మట్టి తవ్వకాలేనని రైతులు అంటున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.మరోవైపు బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్లు గురించి నారా లోకేష్.. అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# కెసిఆర్ మాదిరిగా ఫామ్‌హౌజ్‌లో కూర్చోలేదు

• వరదల్లో ప్రజలను ఆదుకునేందుకు వెళ్లాం
• బిఆర్ఎస్ విమర్శలపై మంత్రి పొంగులేటి ఎద్దేవా
• మృతి చెందిన తండ్రీ కూతుళ్లకు నివాళి..చెక్ అందచేత

ఖమ్మం,సెప్టెంబర్4( నిజం చెపుతాం న్యూస్ )



కెసిఆర్ మాదిరిగా విదేశీ కుట్ర అంటూ ఫాంహౌస్‌లో కూర్చోలేదని, చినుకు పడిన క్షణం నుంచి ప్రజల్లోనే ఉన్నామని, మా ముందస్తు చర్యల వల్ల వీలైనంత ప్రాణ నష్టం తగ్గించ గలిగామని, గత ప్రభుత్వం పదేళ్లలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, ప్రజల రక్షణెళి తమకు ముఖ్యమన్నారు. వరదలపై ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను బుధవారం మంత్రి పొంగులేటి తప్పుబట్టారు. దీనికి సంబంధించి మంత్రి పొంగులేటి ఓ ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వచ్చిన భారీ వర్షాలు, వరదలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి వారి వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి క్లౌడ్-బరస్ట్, విదేశీ కుట్ర అంటూ మతిలేని ప్రకటనలు చేసిన బిఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక అర్హత ఎక్కడిదని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఆ ప్రకటనలో ప్రశ్నించారు. విదేశీ కుట్ర అని ఫాంహౌస్ దాటని బిఆర్ఎస్ పార్టీ పెద్దలు ఈరోజు వరదల గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.ఆనాడు ప్రకృతిపరంగా కురిసిన వర్షాలను కూడా కుట్రకోణంలో చూసిన ఆ పెద్దమనిషి, ఆయన అల్లుడు హరీష్ రావు కూడా ఇప్పుడు వచ్చిన వర్షాలను కుట్ర కోణంలోనే చూస్తున్నారా అని మంత్రి వ్యాఖ్యానించారు.ఇదిలావుంటే నేలకొండపల్లి ప్రాంతంలో మంత్రి పర్యటించి పునరావాస చర్యలను పరిశీలించారు. అలాగే వరదల్లో కొట్టుకు పోయిన తండ్రీకూతుళ్ల ఇంటికి వెళ్లి నివాళి అర్పించారు. ఆ కుటుంబానికి 5 లక్షల చెక్కును అందచేశారు.

# వరద బాధితులకు సాయంగా టాలీవుడ్

ఇరు రాష్ట్రాలకు కోటి సాయం ప్రకటించిన మెగాస్టార్

హైదరాబాద్,సెప్టెంబర్4(( నిజం చెపుతాం న్యూస్ )



దేశంలో ఎప్పుడు, ఎలాంటి కష్టం వచ్చినా టాలీవుడ్ పరిశ్రమ కూడా తనవంతుగా సాయం అందిస్తోంది. గత నెలలో కేరళ వాయనాడ్ వరదల నేపథ్యంలో మొదటగా స్పందించి సాయం అందించింది టాలీవుడ్ మాత్రమే. ఇప్పుడు మన రెండు ఉభయ తెలుగు రాష్ట్రాలు వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో బాధితులను ఆదుకునేందుకు టాలీవుడ్ సెలబ్రిటీలు చాలామంది ముందుకొచ్చి విరాళాలు ప్రకటిస్తున్నారు. ఇప్పటికే జూనియర్ ఎన్టీఆర్, సూపర్ స్టార్ మహేష్ బాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ, విశ్వక్ సేన్, సిద్దు జొన్నలగడ్డ, కథానాయిక అనన్య నాగళ్ల, యాంకర్ స్రవంతి, దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు రాధాకృష్ణ, వంశీ, ఆయ్ మూవీ టీం తమవంతు సాయంగా ప్రకటించగా తాజాగా మెగాస్టార్ చిరంజీవి రూ. 50 లక్షల చొప్పున రెండు తెలుగు రాష్ట్రాలకు రూ. కోటి విరాళం ప్రకటించారు. గత నెలలో వయనాడ్ వరదల నేపథ్యంలోనూ చిరంజీవి ఆ రాష్ట్ర సీఎం సహాయ నిధికి రూ. కోటి ఇవ్వడం విశేషం. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ.. వరద ప్రభావం వల్ల ప్రజలకు కలిగిన, కలుగుతున్న కష్టాలు నన్ను కలిచివేస్తున్నాయి. పదుల సంఖ్యలో అమాయక ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల నిర్దేశరలో రెండు ప్రభుత్వాలు శాయాశక్తులా పరిస్థితిని మెరుగు పరచడానికి కృషి చేస్తున్నాయి. మనందరం ఏదో విధంగా సహాయక చర్యల్లో పాలుపంచుకోవాల్సిన అవసరం ఉంది. ఈ పక్రియలో భాగంగా రెండు రాష్ట్రాల్లో ప్రజల ఉపశమనానికి తోడ్పాటుగా నా వంతు కోటి రూపాయలు సీఎంల రిలీఫ్ ఫండ్‌కు చెరో 50 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాను. ఈ విపత్కర పరిస్థితులు తొందరగా తొలగిపోవాలని, ప్రజలంతా సురక్షితంగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అంటూ తన సానుభూతిని తెలియజేశారు.

# హైడ్రా పేరుతో బెదిరింపులపై కఠిన చర్యలు

• వసూళ్లకు పాల్పడితే నేరుగా జైలుకే పంపిస్తాం
• హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్రంగా హెచ్చరిక
• అమీన్‌పూర్‌లో బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్,సెప్టెంబర్4 ( నిజం చెపుతాం న్యూస్ )



హైడ్రా పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడితే జైలుకు పంపిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. సామాజిక కార్యకర్తల ముసుగులో బిల్డర్లను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హైడ్రాలో ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నట్లు బెదిరిస్తున్నారని చెప్పారు. తమ విభాగాన్ని నీరుగార్చే ప్రయత్నాలు, తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా పేరుతో డబ్బు కావాలని ఒత్తిడి చేస్తే స్థానిక పోలీస్‌స్టేషన్, ఏసీబీకి ఫిర్యాదు చేయాలని రంగనాథ్ సూచించారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో డబ్బు వసూళ్లకు పాల్పడిన విప్లవ్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. సోషల్ వర్కర్ ముసుగులో హైడ్రా పేరు చెప్పి రూ. 20 లక్షలు ఇవ్వాలని బిల్డర్లను డిమాండ్ చేసిన వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో సాయివిల్లాస్ రోడ్డులో ఎంసీఆర్ఓ ప్రాజెక్ట్ పేరుతో జూబ్లీహిల్స్ కు చెందిన బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్‌రెడ్డి అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ, అపార్ట్‌మెంట్ పెద్దచెరువు నాలా బఫర్‌జోన్ పరిధిలోకి వస్తుందని, అదే కాలనీలో అద్దెకు ఉండే ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బండ్ల విప్లవ్‌సిన్హా కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ప్లాట్లు చూసేందుకు వచ్చే కస్టమర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నాడు. సామాజిక కార్యకర్తగా చెప్పుకునే ఆయన పలు ప్రభుత్వ శాఖలకు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను అడ్డం పెట్టుకుని పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయడం ప్రారంభించాడు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పలుమార్లు అమీన్‌పూర్‌లో పర్యటించిన సందర్భంలో ఠంచన్‌గా ప్రత్యక్షమై ఆయనతో ఫొటోలు తీయించుకున్నాడు. గత నెలలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చిన మరుసటి రోజు బిల్డర్లు రాజేంద్రనాథ్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి లను అశోక్‌నగర్ పిస్తాహౌజ్ వద్దకు పిలిపించి, తనకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చాలా దగ్గర అని ఫొటోలు చూపించి బెదిరించాడు. అపార్ట్‌మెంట్ కూల్చకుండా ఉండాలంటే తనకు రూ.20 లక్షలు ముట్టచెప్పాలని లేదంటే, పత్రికల్లో వార్తలు రాయించి కూల్చివేయిస్తానన్నాడు.

# సింగపూర్ చేరుకున్న ప్రధాని మోడీ

రెండ్రోజులపాటు పర్యటించున్న ప్రధాని

న్యూఢిల్లీ,సెప్టెంబర్4(( నిజం చెపుతాం న్యూస్ )



భారతదేశం ఎల్లవేళలా సముచిత, ఆదర్శనీయ పెట్టుబడుల విడిది అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. మిత్రదేశం సింగపూర్‌లో రెండు రోజుల పర్యటనకు ప్రధాని మోడీ బుధవారం ఇక్కడికి వచ్చారు. ఇండియా సింగపూర్ వ్యూహాత్మక భాగస్వామ్యం, స్నేహం మరింత ఇనుమడింప చేసుకునేందుకు మోడీ ఈ పర్యటన తలపెట్టారు. భౌగోళికంగా అత్యంత కీలకమైన ఈ ఆగ్నేయాసియా దేశం నుంచి భారత్‌కు భారీ పెట్టుబడులను రాబట్టుకునేందుకు ప్రధాని యత్నిస్తారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ ఆహ్వానం మేరకు సింగపూర్‌లో పర్యటించే ప్రధాని మోడీ పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. సింగపూర్‌లోని మూడు తరాల నాయకత్వ శ్రేణులతో ముచ్చటిస్తారని భారత అధికార వర్గాలు తెలిపాయి. సింగపూర్‌కు తన ఆగమనాన్ని ప్రధాని మోడీ సామాజిక మాధ్యమాల్లో ఫోటోతో పాటు పొందుపర్చారు. సింగపూర్‌కు మోడీ వెళ్లడం ఇది ఐదోసారి. భారతదేశంలో సంస్కరణలు, ప్రత్యేకించి యువశక్తి ప్రతిభాపాటవాలు , అపార మానవ వనరులు వంటివి భారత్‌ను సర్వదా పెట్టుబడుల కేంద్రం చేస్తున్నాయని మోడీ తెలియచేసుకున్నారు. ఇరు దేశాల మధ్య విస్తృత సాంస్కృతిక సంబంధాలను ఆశిస్తున్నట్లు వివరించారు. బ్రూనేలో తమ అధికారిక పర్యటనను ముగించుకుని, అక్కడి నుంచి మోడీ సింగపూర్‌లో వాలారు. లయన్ సిటీ సింగపూర్‌కు చేరిన ప్రధానికి అక్కడి హోం , న్యాయ వ్యవహారాల మంత్రి కె షణ్ముగం సాదర స్వాగతం పలికారు. ఇక్కడ ప్రధాని మోడీ ఉత్తేజభరిత కార్యాచరణ స్థాయి చర్చల అజెండా ఖరారు అయిందని ప్రధాన మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇక ప్రధాని మోడీకి గురువారం పార్లమెంట్ ఆవరణలో అధికారిక స్వాగతం పలుకుతారు. తరువాత ఆయన దేశాధ్యక్షులు థర్మన్ శణ్ముగరత్నంను కలుసుకుంటారు. వీరి మధ్య చర్చలు జరుగుతాయి. గతంలో ప్రధాని మోడీ 2018లో సింగపూర్‌కు వెళ్లారు. ఇప్పుడు ప్రధాని వెంట విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. సింగపూర్‌కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు లూంగ్, గో ఛోక్ టాంగ్‌ను కూడా ప్రధాని కలుస్తారు. మోడీ పర్యటన దశలో సెమీకండక్టరు రంగంలో మానవ వనరుల నైపుణ్యాభివృద్ధికి సంబంధించి ఎంఒయులపై సంతకాలు జరుగుతాయని విదేశాంగ శాఖ తెలిపింది. సింగపూర్‌కు చెందిన సంస్థల ద్వారా భారతీయ యువతకు సరైన నైపుణ్యం కల్పించడం, వారికి రిక్రూట్‌మెంట్లు ఉండటం వల్ల ఇకపై భారతీయ యువతరానికి సింగపూర్ ప్రధాన అవకాశాల వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తం అయింది.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన చేనేత కార్మికులు



చేనేత కార్మికుల సమస్యల పట్ల వినతిపత్రం అందజేత

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్4,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక,గ్రామానికి చెందిన చేనేత కార్మికులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ని కలిసి పద్మశాలి సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా చేనేత కార్మికుల వద్ద నిలువ ఉన్న వస్త్రాలను అమ్ములు పోయే విధంగా,చేనేత మిత్ర స్కీం,చేనేత సహకార సంఘాల ఎన్నికలను త్వరగా నిర్వహించాలని విన్నవించారు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సానికులంగా స్పందించి సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరు సతీష్,దేప ప్రవీణ్ రెడ్డి,చేనేత కార్మికులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



రాజపేట,సెప్టెంబర్ 4 (నిజంచెపుతాం)

రాజపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి ఎల్లమ్మ ఇటీవల మరణించగా బుధవారం జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. రూ 5000 ల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్,జై భీమ్ యూత్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్,ఉపాధ్యక్షులు భూపతి మహేష్,కార్యదర్శి భూపతి బాలకిషన్,తాళ్లపల్లి శ్రీకాంత్,మోత్కుపల్లి యాదగిరి, సోములు,భూపతి మహేందర్,దుర్గేష్ ,మోత్కుపల్లి నర్సింలు, భానుచందర్, తాటికాయల సిద్ధులు,భూపతి నాగరాజ్,పెద్ద బాబురావు, పరమేశ్వర్, రాజు,భరత్ కుమార్,భూపతి పరమేశ్వర్, తాటికాయల సిద్ధులు, భూపతి రాజు,తాళ్లపల్లి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన గౌడ సంఘం నాయకులు



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 4 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన లారీ డ్రైవర్ అంతటి స్వామి గౌడ్,కు ప్రమాదవశాత్తు రెండు కాళ్లు విరిగాయి.ఈ సందర్భంగా అతని కుటుంబానికి గౌడ సంఘం నాయకులు 36,227 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.గీతా పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్,గీతా పనివారాల సంఘంఅధ్యక్షులు నీళ్ల గాలయ్య గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య గౌడ్,కంఠ మహేశ్వర దేవాలయ మాజీ అధ్యక్షులు పాలకుర్ల సతీష్ గౌడ్,కొండ శ్రీకాంత్ గౌడ్,పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం నాయక్

ఆలేరు సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం)

ఉన్నత విద్యాశాఖ కమీషనర్ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు,ఇంగ్లీష్ మరియు ఫిజిక్స్ సబ్జెక్టు లకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను గెస్ట్ లెక్చరర్లుగా పనిచేయడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యారత సంబంధిత సబ్జెక్టులో 55% ఉత్తీర్ణత తో పి.జి., ఎస్సి,ఎస్టి లకు 50% ఉత్తీర్ణత కలిగి ఉండాలాని నెట్,సెట్ కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ,ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను తేదీ:సెప్టెంబర్ 5వ 4.30 గంటల లోపు కళాశాలలో సమర్పించలని వారు తెలిపారు.

# నూతన ఎస్సైని సన్మానించిన అఖిలపక్ష కమిటీ




ఆలేరు సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కు నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ రజనీ కుమార్ ను పోలీస్ స్టేషన్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన అఖిలపక్ష కమిటీ అనంతరం అఖిల పక్ష కమిటీ తరపున వారికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపు నూరి వీరేశం,మొరిగాడి శేఖర్,చెక్క వెంకటేష్,బాంబే రవి,ఎండి.సలీం,నంద గంగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారం నుండి కచలాపురం వరకు బిటి రోడ్డుకు 2.40 కోట్ల నిధులు మంజూరు... ఎమ్మెల్యే కోమటిరెడ్డి



మునుగోడు సెప్టెంబర్ 04 (నిజం చెబుతాం): సింగారం గ్రామంలో గత కొంతకాలంగా ప్రజలెదుర్కొంటున్న సమస్యలను అదేవిధంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్థులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని

బుధవారం ఉదయంమునుగోడులోని వారి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.సుమారు 10 కోట్ల రూపాయలు నిధులను ఇట్టి పనులకు మంజూరు చేయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఎమ్మెల్యే వెంటనే స్పందించి త్వరలోనే అధికారులతో చర్చించి దశల వారీగా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సింగారం వాగు నుండి నేరటోనిగూడెం మీదుగా కచలాపురం గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 2కోట్ల 40 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించానని, టెండర్ దశలో ఉందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చెప్పడంతో గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

బ్రాహ్మణవెల్లం రిజర్వాయర్ పనులు త్వరలోనే పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దీంతో రైతులకు ఎంతో మేలు జరగనుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు కోడి చంద్రయ్య, పోగుల జానకిప్రకాశ్, ఉప్పునూతల రమేష్, జిల్ల లక్ష్మమ్మ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ జంగం రాములు, గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్ రెడ్డి, రమేష్, వెంకన్న, శ్రీనివాస్, లక్ష్మరెడ్డి, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# రోడ్లకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు తొలగింపు 15 లక్షలు మంజూరు



- **నియోజకవర్గ వ్యాప్తంగా 50.75 కిలోమీటర్ల 26 రోడ్లకు 48 కోట్ల మంజూరు**
- **దళిత వాడల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి 10 కోట్లు ప్రపోజల్స్ నియోజకవర్గ వ్యాప్తంగా నూతన పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి 63 కోట్ల రూపాయల ప్రపోజల్స్ గుంతల మయమైన 49 రోడ్లకు మరమ్మతులు చేయడానికి 48 కోట్లకు ప్రపోజల్స్ పంచాయతీరాజ్ అధికారుల సమీక్షలో శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

మునుగోడు సెప్టెంబర్ 04 (నిజం చెబుతాం): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న రోడ్ల పరిస్థితులపై మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మణుగూరు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ సమావేశంలో రోడ్లకు ఇరువైపులా కంపచెట్లను తొలగించడానికి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి 15 లక్షలు వెంటనే మంజూరు చేసి రేపటినుండి పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 50.75 కిలోమీటర్ల 26 రోడ్లకు 48 కోట్లు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు.... దళితవాడలో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయల ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించామని... మునుగోడు నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో ఉన్న రోడ్ల నూతన నిర్మాణానికి 63 కోట్ల రూపాయలతో మరో ప్రపోజల్ ప్రభుత్వానికి పంపించామన్నారు.... ఇప్పటికే నిర్మాణంలో ఉండి మరమ్మతుల కోసం 49 రోడ్లకు గాను 48 కోట్లు రూపాయలు ప్రభుత్వానికి ప్రపోసల్స్ పంపించామని... యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న మునుగోడు నియోజకవర్గ మొత్తానికి పంచాయతీ రోడ్ల నిర్మాణం, రెన్యువల్ కు ఈ ఐదు సంవత్సరాలలో ఏ ఏ ఆర్థిక సంవత్సరంలో ఎన్ని నిధులు కావాలనే అంశాలపై పంచాయతీరాజ్ అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు...

# డక్కల వారి గూడెంలో బెల్ట్ షాపు లేని విధంగా కృషి చేసినందుకు గ్రామస్తులకు సన్మానం: ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



మునుగోడు సెప్టెంబర్ 04 (నిజం చెబుతాం):

మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను మేరకు మండలంలోని కచాలపురం గ్రామాన్ని బెల్ట్ షాప్ లేని గ్రామంగా కృషి చేసినందుకు బుదవారం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం భూలో గ్రామస్తులకు ఘన సన్మానం చేశారు.గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకునేందుకు 10 లక్షల రూపాయల నిధులను ప్రకటించారు.అందుకు గ్రామస్తులు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కచలా పురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా కింది రామ్ రెడ్డి, మాజీ ఉప్ప సర్పంచ్ కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, పందుగ రాజు, కంచెరకుంట్ల నర్సింహా రెడ్డి,ఏరుపుల శ్రీ లత, బోయపల్లి సునీత, పండుగ రాణి, కొండకింది గాయత్రి, జంగా యాదయ్య, పండుగ సాలయ్య,ఏరూపుల శ్రీనివాస్, కొండా కింది శ్రీనివాస్ రెడ్డి,గురిజి లింగయ్య లు పాల్గొన్నారు.

# రాములమ్మ గారి పార్థివదేహానికి నివాళులు అర్పించిన తిప్పన



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన ఏమిరెడ్డి ఉపేందర్ రెడ్డి గారి మాతృమూర్తి ఏమిరెడ్డి రాములమ్మ గారు (65) నిన్న సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ రోజు ఆమె మృతదేహానికి మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి గారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన, రాములమ్మ గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారు ఎదుర్కొంటున్న ఆవేదనను శాంతింపజేసే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు మేడ మహేందర్ రెడ్డి, గంగుల బిక్షం యాదవ్, వాంకుడోతు అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. రాములమ్మ గారి మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబానికి ధైర్యం చెప్పినవారు శోకసంద్రంలో మునిగిపోయారు.

# యాదగిరిపల్లి గ్రామంలో ఎం సి పి ఐ(యు) సమావేశం - సాయుధ పోరాటాల జయప్రదం లక్ష్యం




మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం న్యూస్)

ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎం సి పి ఐ(యు) కమిటీ సమావేశం యాదగిరిపల్లి గ్రామంలో పోతుగంటి కాశి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం సి పి ఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు, నల్లగొండ జిల్లా ఇంచార్జ్ గోనె కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో మహోజ్వల పోరాటం అయిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ విప్లవ పోరాటం గురించి వివరించారు. 1946 నుండి 1951 వరకు సాగిన ఈ పోరాటంలో దాదాపు 5000 మంది వీరులు వీరమరణం పొందారని, రైతంగా పోరాటం మన జాతీయ ఉద్యమ చరిత్రలో అపూర్వ స్థానాన్ని సంపాదించిందని అన్నారు. అతను 3 వేల గ్రామాలలో గ్రామ రాజ్యాలను భూస్వాములను గడీల నుండి ప్రజలు తరిమివేశారని, దొరల భూములను రైతాంగం స్వాధీనం చేసుకుని, 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసినట్లు గుర్తుచేశారు. సెప్టెంబర్ 10 నుండి 17 వరకు జరగబోయే సాయుధ పోరాటాల వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారీవర్షాలు, వరదల వల్ల రాష్ట్రం ఎదుర్కొంటున్న పరిస్థితులను గోనె కుమారస్వామి జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎం సి పి ఐ(యు) నాయకులు వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, సూర్యాపేట జిల్లా కార్యదర్శి %వాఖ% నజీర్, నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఉమ్మడి జిల్లా నాయకులు నేతి వేణు, ధీరవత్ మోహన్ నాయక్, సోమగాని వెంకన్న, రామాంజి జ్యోతి, గడ్డి వీరయ్య, వస్కుల భరత్, వల్లమళ్ళ ఆశీర్వాదం, గుడుగుంట్ల మారయ్య, వస్కుల కిరణ్, ఇటమళ్ళ గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా ఉబ్బు బిక్షపతి నియామకం



చౌటుప్పల్,సెప్టెంబర్ 4(నిజంచెపుతాం):

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా ఉబ్బు బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఉబ్బు బిక్షపతి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో భారతీయ జనతా పార్టీ ఈ బాధ్యతలు అప్పగించినందున నేను పార్టీ కొరకు సమయం కేటాయించి,పార్టీ ఎదుగుదలకు నా శక్తి మేరకు ఎప్పుడు పార్టీకి అందుబాటులో ఉండి పనిచేస్తానని,ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేయడం ద్వారా పార్టీ ప్రతిష్టతను పెంపొందిస్తానని,అన్ని వర్గాల ప్రజలతో సమన్వయంగా పనిచేస్తానని తెలియజేశారు.మరియు నా యొక్క ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్,ఎస్సీ మోర్చా రాష్ట్ర ఇన్చార్జి గంగిడి మనోహర్ రెడ్డి,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేవేందర్,ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నకిరేకంటి మొగులయ్య,క్రాంతి కుమ్మరి శంకర్,బచ్చుగళ్ల రమేష్ కొండ్రు పురుషోత్తం,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం,చౌటుప్పల్ టౌన్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి తదితర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గురుకుల విద్యాసంస్థల్లో ఆధ్యాత్మిక సంస్థలకు అనుమతిని వెనక్కి తీసుకోవాలి-డివైఎఫ్ఐ



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం న్యూస్)

గురుకుల విద్యాసంస్థల్లో మోటివేషన్ తరగతుల పేరుతో ఆధ్యాత్మిక సంస్థలను తీసుకువచ్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డివైఎఫ్ఐ అధ్యక్షులు రవినాయక్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రభుత్వం జీ.వో. నెంబర్ 16 ద్వారా విద్యార్థుల సమయాన్ని మార్చడం, దీని వలన విద్యార్థులకు తీవ్రమైన ఒత్తిడి కలుగుతుందని, సైకాలజిస్టులు ఈ బాధ్యతను తీసుకోవాల్సిన సందర్భంలో ఆధ్యాత్మిక సంస్థలకు ఈ పని అప్పగించడం అనాలోచిత నిర్ణయమని డివైఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది: 1. గురుకుల విద్యాసంస్థల్లో బ్రహ్మకుమారీస్ సంస్థను మోటివేషన్ తరగతుల పేరుతో తీసుకురావడాన్ని వెంటనే నిలిపివేయాలి. 2. గురుకుల విద్యార్థుల సమయాన్ని శాస్త్రీయంగా మార్చి, ఒత్తిడి లేకుండా చూడాలి.

డివైఎఫ్ఐ ఎచ్చరిస్తోంది, ఈ డిమాండ్లు నెరవేరకపోతే, వారు ఆందోళనలు చేస్తారని హెచ్చరించారు.

## భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి: మహేశ్వరం గాలయ్య



మునుగోడు సెప్టెంబర్ 04 (నిజం చెబుతాం): భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికయిన కర్నాటి లింగయ్య, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గా ఎన్నికయిన మహేశ్వరం గాలయ్య, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో ని ఈరోజు చిరు సన్మానం చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, సీనియార్ నాయకులు కంభంపాటి నర్సింహ్మా, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్ గౌడ్, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నేల్లికంటి రమేష్ యాదయ్ తదితరులు పాల్గొన్నారు...

## అగ్రికల్చర్ డిప్లమా లో గోల్డ్ మెడల్ సాధించిన సంస్థాన్ నారాయణపురం మండల విద్యార్థి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 4(నిజం చెపుతాం): ప్రొపెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం10,వ వార్షికోత్సవన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్లో నీ అడిటోరియం లో అగ్రికల్చర్ డిప్లొమాలో యూనివార్సిటి స్థాయిలో ఉత్తమ గ్రేడ్ సాధించినసమస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామానికి చెందిన కురిమిద్దె నిఖిత,కు గోల్డ్ మెడల్ తో పాటుగా ప్రశంస పత్రనీ కేంద్రియ వైస్ ఛాన్సలర్ ప్రొపెసర్ బీజే రావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి,కమిషనర్ రఘునందన్ రావు,ఆమెకు అందజేశారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టిన కురిమిద్దె నిఖిత, చదువులో ముందుందన్నారు.రైతులకు సేవ చేయాలనే దృడమైన సంకల్పం, పట్టుదల ఆమెలో ఉందని కొనియాడారు. నిరుపేద కుటుంబంలో నుండి వచ్చిన సమస్యలను తట్టుకొని చదువులో రాణించడం గర్వించదగ్గ విషయమని అన్నారు.అగ్రికల్చర్ విభాగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.గోల్డ్ మెడల్ సాధించిన కురిమిద్దె నిఖితకు తల్లిదండ్రులు కురిమిద్దె గోపాల్,మంగమ్మ,లు సంతోషం వ్యక్తం చేసారు.అంతరించిపోతున్న సాంప్రదాయ వ్యవసాయ విధానాలు,పద్ధతులు, విత్తనాలు,ప్రకృతికి మానవాళికి ఎంతో మేలని అన్నారు.

## రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం -నాగం వర్షిత్ రెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ డివిజన్లో బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో అకాల వర్షాలకు వరదలకు నష్టపోయిన రైతులను పరామర్శించి వరదకు కొట్టుకుపోయిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర బిజెపి నాయకులు వీరెల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ అకాల వర్షంలు వరదల కారణంగా నల్లగొండ జిల్లాలో దాదాపుగా 800 ఎకరాలలో నష్టం జరిగింది అని రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని వారు మండిపడ్డారు వందల ఎకరాలలో ఇసుక దిబ్బలు ఏర్పడ్డాయని,కనీసం నష్టపోయిన రైతులను అంచనా కూడా వేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని తక్షణమే జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు,అధికారులు మబ్బు నిద్ర వదిలి,నష్టపోయిన పంట పొలాలను పరిశీలించాలని, పంట నష్టం అంచనా వేయాలని నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని, రైతుల పొలాలలో ఏర్పడిన ఇసుక దిబ్బలను ప్రభుత్వ ఖర్చులతో తొలగించాలని తూములు కాలువలు మరమత్తులు చేయించాలని, సాగర్ఎడమ కాలువ కు లిఫ్ట్ లను మరమ్మత్తులు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమాను అమలు చేయాలి అని, వారు డిమాండ్ చేశారు, మరియు నష్టపోయిన రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా రైతులు రైతులు శీను మహేష్,మాట్లాడుతూ ఏ ఒక్క అధికారులు గానీ ఏ పార్టీ నాయకుడు కానీ మమ్మల్ని పట్టించుకోవడంలేదని బాధను వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి హనుమంత్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లం చర్ల అభి, బిజెపి జిల్లా అధికార ప్రతి నిధి, గాయం భరత్ రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సీతారాం రెడ్డి, సత్యనారాయణ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, బిజెపి నియోజకవర్గ నాయకులు, పెద్ద బోయిన వెంకటేశ్వర్లు, శివశంకర్, నక్క శ్రీనివాస్, పెదమాం ప్రసాద్ వెంకటేశ్వర్లు ఈట మహేష్, బట్టు మహేష్ గంగరాజు,నాగరాజు,అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

- సంచార వైద్య బృందాలను ఏర్పాటు చేసి, మెడికల్ క్యాంపుల ద్వారా ప్రతి గ్రామంలో ప్రజలకు వైద్యం అందించాలి.
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 04(నిజం చెపుతాం)

రాష్ట్ర వ్యాప్తంగా ప్రబలుతున్న విషజ్వరాలను అరికట్టడానికి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి, సంచార వైద్య బృందాలను ఏర్పాటుచేసి మెడికల్ క్యాంపుల ద్వారా గ్రామాలలో ప్రజలకు వైద్యాన్ని అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ పరిధిలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ... జిల్లాలో ఏ గ్రామాన్ని చూసిన ప్రజలు విష జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విష జ్వరాలను,అంటూ వ్యాధులను నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఏ ఇంటింటిని చూసిన ఒకరో,ఇద్దరు ఏదో ఒక వ్యాధికి గురై ఇబ్బందులు పడుతున్నారని పెద్ద ఎత్తున మలేరియా, టైఫాయిడ్,డెంగ్యూ, చికెన్ గున్య లాంటి రోగాలతో అన్ని వర్గాల ప్రజలు సతమతమవుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పోతే సరైన వైద్యము అందడం లేదని అసలు డెంగ్యూ జ్వరాన్ని కనిపెట్టడానికి డెంగ్యూ కిట్లే లేవని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యం అందక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తే టెస్టులు,వైద్యం పేరుతో లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయని వాటిని భరించలేక చాలామంది పేదలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో డాక్టర్స్, సరిపడా సిబ్బంది, టెస్టులు చేయడానికి పరికరాలు,రోగానికి తగ్గ మందులు లేకపోవడంతో సరైన వైద్యము అందడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్ ను, సిబ్బందిని నియమించి అన్ని రకాల జబ్బులకు టెస్టులు చేసి సరిపడ మందులు అందించాలని డిమాండ్ చేశారు. ఒక దిక్కు ప్రజలు అనేక రకాలైన వ్యాధులతో బాధపడుతుంటే జిల్లా మొత్తం సమన్వయం చేయవలసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి రెగ్యులర్ గా లేకపోవడం చాలా దారుణమని ఇలాంటి పరిస్థితులలో ప్రజలకు వస్తున్న విష జ్వరాలను ఏ విధంగా నివారించగలరని నర్సింహ ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొబైల్ హాస్పిటల్స్ ఏర్పాటు చేసి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని,సీజనల్ వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని,జిల్లా కేంద్రం హాస్పిటల్ తో పాటు అన్ని ఏరియా మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఉపకేంద్రాల్లో అన్ని రకాల రక్త పరీక్షలు ఇతర పరీక్షలు చేయాలని,అన్ని ప్రభుత్వాసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేయాలని, దోమల నివారణకు గ్రామాల్లో మున్సిపాలిటీల్లో ఫాగింగ్ చేయించి ప్రతి కుటుంబానికి దోమలతెరలను పంపిణీ చేయాలని,డెంగ్యూ వల్ల చనిపోయిన కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని నర్సింహ డిమాండ్ చేశారు. ప్రభుత్వము ఎప్పటికైనా ప్రజల ఆరోగ్య విషయంలో సరిగా స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి,మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు,రాచకొండ రాములమ్మ,జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్,పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలివెరు ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి,బొల్లెపల్లి కిషన్,మానే సాలయ్య, జిల్లా నాయకులు యాట బాలరాజు,వేముల ముత్తయ్య,తమ్మిడి శ్రీనివాస్, వడ్డేబోయిన దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 4, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండలం మాజీ అధ్యక్షుడు ఎండి నహీం షరీఫ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి రహీం షరీఫ్,తల్లి మహమ్మద్ రహిమ తున్నిసా బేగం,మృతి చెందారు వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,అందె నరేష్ యాదవ్,ఉప్పల నాగరాజు, అబ్బు,బద్దుల సోమయ్య, ఎర్రోళ్ల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోయిన బాధితులకి నేనున్నానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్,సెప్టెంబర్ 4(నిజం చెపుతాం):

మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చౌటుప్పలలోని భూములు కోల్పోయిన త్రిబుల్ ఆర్ బాధితులు కలిసి వినతి పత్రం సమర్పించారు.చౌటుప్పల పట్టణ కేంద్రంలోని త్రిబుల్ ఆర్ సర్వేలో భూములు కూలిపోతున్న రైతులు వారి ఆవేదనను ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నారు. భూములు

కోల్పోయిన రైతులందరూ మాకు న్యాయం చేయండి అని వేడుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూత్రిబుల్ ఆర్ సర్వే పూర్తి అయితే ప్రభుత్వం పరంగా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. అదేవిధంగా ఎవరు ఎలాంటి దిగులు చెందకూడదని,మీకు నేనున్నాను అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు త్రిబుల్ ఆర్ భూ బాధితులందరూ పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆహార పొట్లలను పంపిణీ



బిజెపి మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శామకూర చిత్రమధు ముదిరాజ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 04(నిజం చెపుతాం)

అకాలవర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలకు సహాయం అందించడంలో ప్రభుత్వం వేగం పెంచాలని బీజేపీ మహిళ మోర్చ యాదాద్రి భువనగిరి జిల్లా ఉప అధ్యక్షురాలు శామకూర చిత్రమధు ముదిరాజ్ అన్నారు.గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పోచారం మునిసిపాలిటీ పరిధిలోని జోడిమెట్లలో స్వర్ణగిరి కాలనిలో మంగళవారం భారి వర్షం కురిసి ఇళ్లలోకి నీరు చేరాయి. రాత్రంతా ఇళ్లలో నివాసం ఉంటున్న వారు సహాయం చేసే వారు లేక తిండి,నిద్ర లేకుండా పడిగాపులు గాసారు.విషయం తెలుసుకున్న బీజేపి మహిళ మోర్చ జిల్లా ఉప అధ్యక్షురాలు శామకూర చిత్రమధు వెంటనే వారిని నేరుగా కలిసి వారి పరిస్థితులను అడిగితెలుసుకున్నారు.వారికి ఆహార ప్యాకెట్లను పంపిణీ చేసి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాలు నీటీలో మునిగాయని తిండి నిద్ర లేకుండా ఎన్నో కుటుంబాలు సహాయం కోసం ఎదురుచూస్తూ పడిగాపులు కాస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం సహాయ చర్యలు వేగవంతం చేసి బాధితులకు వెంటనే రక్షణ కల్పించి పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వినాయకుని ప్రతిష్టించె ప్రతి ఒక్కరు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి : ఏసిపి రమేష్ కుమార్..



తుర్కపల్లి, సెప్టెంబర్ 04(నిజం చెపుతాం) : వినాయకుని ప్రతిష్టించే ప్రతి ఒక్కరు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని ఏసిపి పి రమేష్ కుమార్ అన్నారు .బుధవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సూచన మేరకు రాబోవు వినాయక చవితి పండుగ సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గణేష్ మండపాల నిర్వాహకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాలు దృఢంగా నిర్మించాలని, కరెంటు షాక్ రాకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వినాయకుని నిమజ్జనం చేసే రోజు ఎట్టి పరిస్థితుల్లో అల్లర్లు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని,డీ జే లు పెట్టరాదని, అత్యవసర పరిస్థితుల్లో 100 కి డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎం కొండలరావు, ఎస్సై తకుద్దిన్, పోలీసులు ,మండల గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ నిర్వహకులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచిన చౌటుప్పల్ పోలీసులు

చౌటుప్పల్,సెప్టెంబర్ 4(నిజంచెపుతాం):

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలను నిలిపివేయాలని ఆదేశాలిచ్చిన విషయం తెలిసిందే.అయినా కూడా బెల్టు షాపుల నిర్వాహకులు మద్యం విక్రయాలను కొనసాగిస్తూనే ఉన్నారు.స్థానిక సీఐ మన్మధ కుమార్ కూడా బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం విక్రయించోద్దని తగు సూచనలు చేశారు.తాజాగా బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో సోదాలు నిర్వహించగా తంగడపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి కావేరి భర్త ప్రకాష్, అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వల్మదాసు వెంకటేష్ తండ్రి పెంటయ్య మరియు చౌటుప్పల్ పట్టణానికి చెందిన వంకాయలపాటి రామకృష్ణ కిరాణం షాపులో మద్యం నిల్వలను గుర్తించి వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు.ఈ సందర్భంగా స్థానిక సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండల పరిధిలోని గ్రామాలలో మరియు పట్టణ కేంద్రంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ మద్యం విక్రయించినచో కఠిన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.ఎవరైనా మద్యం అమ్మినచో పోలీస్ స్టేషన్ 8712662481 నెంబర్ కు తెలియజేయాలని,మీ యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని కోరారు.



## ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట డిఎస్పి రవికుమార్



మద్దిరాల సెప్టెంబర్ 4 (నిజం చెపుతాం)

సూర్యాపేట జిల్లా.....మద్దిరాల మండల్ కేంద్రంలో నీ మధు గార్డెన్ లో గత 34 సంవత్సరాల నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ని పోలీస్ శాఖలు వివిధ హూదాలో పని చేస్తూ మద్దిరాల మండల పోలీస్ స్టేషన్ లో ఎ.ఎస్ ఐ గా ఎన్నో సేవలందించి మండల ప్రజలతో నాయకులతో మమేకమై మన్ననలు పొంది ఈరోజు రిటైర్డ్ అవుతున్న ఎ.ఎస్ ఐ నాగయ్య ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట డిఎస్పి రవికుమార్ వారు మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ శాఖలు మీరు చేసిన సేవలు మరువలేనివని మీరు రిటైర్డ్ తర్వాత కూడా మీసేస జీవితంలో సోషల్ సర్వీస్ చేయాలని ఆధ్యాత్మికగా ముందుకు వెళ్లాలని వారన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీను నాయక్ ఎస్ఐ వీరన్న ఎస్ఐ మహేంద్ర నాథ్ ఎస్ఐ ఏడుకొండలు ఎస్ఐ మధు నాయుడు జందార్ వీరసోములు హెడ్ కానిస్టేబుల్ మల్లన్న చందు నాగరాజు కృష్ణ వెంకన్న గౌడ్ మండల ప్రజా ప్రతినిధులు తో పాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శిధిలవస్థలో పెన్ పహాడ్ మండల విద్యా వనరుల కేంద్రం ఎం ఆర్ సి కార్యాలయం



పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 4 నిజం చెపుతాం:

మండల కేంద్రంలో గల శిధిలవస్త లో మండల విద్యా వనరుల కేంద్రం ఎం ఆర్ సి - మండల విద్యాధికారి కార్యాలయం పురాతన కొన్నియాండ్ల కింద నిర్మించిన పాత భవనం శిధిలవస్థకు చేరుకుంది భవనం పై పెచ్చులు ఊడి ఇనుప సువ్వలు వంగి పై కప్పు స్లాపు వంగిపోయినాది ప్రమాదవశాత్తు భవనం కూలిపోయే ప్రమాదం ఉన్నది వర్షం కురిస్తే గదుల గోడలన్నీ చెమ్మగిల్లుతున్నాయి మండల విద్యాధికారి కూర్చునే ప్రధాన గది ఆఫీసుకు సంబంధించిన సామాగ్రిని భద్రపరిచే గది వరండా గోడలు పూర్తిగా ఎప్పుడు భవనం కూలిపోతుందో అనే భయభ్రాంతులతో ఆఫీసు సిబ్బంది భయంగా విధులు నిర్వహిస్తున్నారు మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆఫీసుకు సంబంధించిన కంప్యూటర్స్ పై సూపర్ కాయితాలు కప్పి పైనుంచి నీటి చుక్కలు పడుతున్న సూపర్ కాగితం నీడలో కంప్యూటర్ను తో సిబ్బంది పని చేస్తున్నారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ భవనాన్ని తొలగించి కొత్త భవనాన్ని నిర్మించాలని కార్యాలయం సిబ్బంది మరియు అధికారులు పురాతన భవన పరిస్థితిని పరిశీలించి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని పై అధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు....

## రైఫిల్ పిస్టల్ కాంపిటీషన్ లో బంగారు పతకాలు సాధించిన శ్రీ స్కూల్ విద్యార్థి



కోదాడ, సెప్టెంబర్ 04(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలో గల శ్రీ స్కూల్ తొమ్మిదవ తరగతి విద్యార్థి గాదె పార్థసారథి ఆంధ్ర ప్రదేశ్ అనంతపురం లో జరిగిన రెండు రాష్ట్రాల స్థాయి ఆర్యన్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీలో రెండు రాష్ట్రాల స్కూల్ కాలేజీ విద్యార్థుల స్థాయిలో నిర్వహించిన అండర్ 17 కేటగిరి రైఫిల్ మరియు పిస్టల్ కాంపిటేషన్ లో రెండు బంగారు పతకాలు షీల్డ్ మరియు సర్టిఫికెట్ సాధించిన విద్యార్థి ని స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి నరేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఏ.వేదాంత రావు,ఇంచార్జ్ దుర్గాప్రసాద్, కోచ్ జి.నాని, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేశవపురం బంధం పై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటుకు కృషి చేస్తా

- **గత పాలకుల నిర్లక్ష్యంతోనే ...దళితుల కష్టాలు**
- **తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్4 నిజం చెపుతాం

గత పాలకుల నిర్లక్ష్యముతో కేశవపురం బంధం పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడంతోనే రైతులు గ్రామస్తులు కష్టాలు అనుభవిస్తున్నారని త్వరలోనే బంధం పై బ్రిడ్జి నిర్మాణం ఏర్పడి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కేశవపురం గ్రామం వద్దగల బంధమును పరిశీలించి మాట్లాడారు. రైతులు తమ ఆవేదన తెలియపరచగా తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి లతో మాట్లాడి ప్రత్యేకంగా నిధులు కేటాయించి రానున్న రోజులో త్వరితగదన్న బ్రిడ్జి నిర్మాణాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీనితోపాటు రావులపల్లి మిరియాల మా నాయకుంట గ్రామంలో వృద్ధురాలు చనిపోయిందని, గొర్రెలు మేకలు పశువులు మృతిచెందాదు తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు కలియ తిరుగుతూ పంట నష్టం పై పూర్తిగా పరిశీలించిన పిదప నష్టపరిహారం అందించినట్లు తెలిపారు. గ్రామస్తులు ఆవేదన చెందకూడదని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అర్వపల్లి కేజీబీవీ పాఠశాల చెరువు పక్కన పెట్టడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు తాసిల్దార్ గ్రామాలు మానిటర్ చేసి తెలియపరచాలని కోరారు. ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించి ,ఆర్థిక సాయం చేశారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీఈ అనిల్ కుమార్ ,ఏయి శ్రీకాంత్ తాసిల్దార్ కంటమయ్య, టిపిసిసి నాయకులు గుడిపాటి నరసయ్య డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ,గ్రామ శాఖ అధ్యక్షులు కోడి సైదులు, గుండ గాని మహేందర్ గౌడ్, సుంకర జనార్ధన్, భాస్కర్ నరసయ్య, జనార్ధన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## గణేష్ విగ్రహాల పోస్టర్లలను ఆవిష్కరించిన జిల్లా కలేక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్...



సూర్యాపేట్ ప్రతినిధి సెప్టెంబర్ 4 నిజం చెపుతాం న్యూస్

వినాయక చవితి పండుగ ను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను సూర్యాపేట జిల్లా కలెక్టర్ బుదవారం ఆవిష్కరించారు. పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు %uబూజదీ% నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలో బాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ఆటోట్రాలీ ల ద్వారా పర్యావరణ సందేశంలతో ప్రదర్శన, ప్రింట్, ఎలక్ట్రనిక్ మీడియా ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు %uబూజదీ% సిద్దమౌతుంది. మట్టి గణపతి ద్వారా పర్యావరణ పరిరక్షణ పై పాఠశాలలో, కళాశాలల్లో క్విజ్ కార్యక్రమాలు నిర్వహించడం, చేతి వృత్తిల వారికి మట్టి విగ్రహాలు తయారిపై శిక్షణ, ఆటోల వెనుక, పోస్టర్ల ప్రదర్శన, బస్టాప్ లలో హోర్డింగ్ లు మట్టి గణేష్ ల ద్వారా పర్యావరణ పరిరక్షణ పై కళాజాత కూడ నిర్వహించడం జరుగుతోంది.చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్పొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ బి సంగీత పర్యావరణ శాఖ ఇంజనీర్, మృదుల సహాయక పర్యావరణ శాస్త్రవేత, డి పి ఆర్ ఓ రమేష్ కుమార్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల నందు స్పాట్ అడ్మిషన్ల ను సద్వినియోగం చేసుకోగలరు

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 4 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట : 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి సూర్యాపేట జిల్లాలో స్థానిక గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు ఈనెల 5.6 తేదీ లోపు స్పాట్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తు చేసుకోగరని కళాశాల ప్రిన్సిపాల్ దర్శనం. ప్రవళిక తెలిపారు. కళాశాల అందిస్తున్న కోర్సులు

బి .ఏ (సీబీసీఎస్ )

బి .కం (జనరల్ ,సి ఏ )బి .ఎస్సీ (లైఫ్ సైన్స్ )

బి .ఎస్సీ (ఫీజికల్ సైన్స్ ) తదితర కోర్స్ లలో ఖాళీ గా ఉన్నాయి కావున ఈ అవకాశని విద్యార్థి ను లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ నెల 5,6 న నిర్వహించబడే స్పాట్ అడ్మిషన్ కు హాజరయ్యే విద్యార్థులు అన్ని ఒర్జినల్ సర్టిఫికెట్లు, మూడు జిరాక్స్ సెట్లు ,ఆధార్ కార్డ్, ఫోటోలు తీసుకొని రాగలరని ప్రిన్సిపాల్ దర్శనం. ప్రవళిక ఒక ప్రకటనలో తెలిపారు.వివరాలకు కోరకు ఈ నెంబర్ 790197709 సంప్రదించగలరు.

## హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి



ప్రైవేటు ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలి.

సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్

సూర్యాపేట్ ప్రతినిధి సెప్టెంబర్ 4 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట టౌన్ :అంటు వ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ప్రభుత్వం వెంటనే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోనిసిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంటువ్యాధులు, విష జ్వరాలు నివారణకు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని గత రెండు, మూడు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలుటైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విష జ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిష్కరించవలసిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రులు మందులు, డాక్టర్ల, సిబ్బంది,కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లోఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాలు, అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు. అంటూ వ్యాధులు,విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. పి.హెచ్.సి సెంటర్ లలో 24 గంటలు వైద్యం అందేలా చూడాలన్నారు. అన్ని గ్రామాలలోవైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచారా వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని గ్రామాలకు పారిశుద్ధ్య నిధులు కేటాయించి వ్యాధులు ప్రబలకుండా ప్రతిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రులలో, పి హెచ్ సి సెంటర్లలో డెంగ్యూ నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. డెంగ్యూ వల్ల మృతి చెందిన కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రజలు రోగాల బారిన పడి ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే ఫీజులు, టెస్టుల పేరుతో ప్రజల నుండి విపరీతంగా డబ్బులు గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా పెట్టి అక్రమాలకు పాల్పడుతున్న ఆస్పత్రులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట్ జిల్లాలో విద్యుత్ శాఖకు భారీ నష్టం - సీఎండీ

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 4 నిజం చెపుతా%శీ% న్యూస్

ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ 2127 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.319 ట్రాన్స్ ఫార్మర్లు చెడిపోయాయి. నాలుగు సబ్ స్టేషన్లు ముంపుకు గురయ్యాయి. యుద్ధప్రాతిపదికన సరఫరా పునరుద్ధరణ. భారీ వర్షం కారణం గా రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట్ జిల్లాలోని విద్యుత్ వ్యవస్థ చిన్నాభిన్నమయ్యింది. ఈ నేపథ్యంలో ఈ రోజు, బుధవారం దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ %ఒ% మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ కోదాడలో వరద ప్రభావంతో దెబ్బతిన్న రామాపురం, ఎంబీ గూడెం సబ్ స్టేషన్లను, ఇతర విద్యుత్ నెట్వర్క్ ను పరిశీలించారు. ఈదురు గాలుల ప్రభావంతో చెట్లు, కొమ్మలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతో 15 33 కేవీ పోల్స్, 1074 11 కేవీ పోల్స్, 1038 %యా% పోల్స్ మరియు 319 ట్రాన్స్ ఫార్మర్స్ దెబ్బతిన్నాయి. దీనికి తోడు నాలుగు సబ్ స్టేషన్స్ వరద ముంపుకు గురయ్యాయి. ఇంతగా భారీ నష్టం జరిగినా, యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం కోసం తమ సిబ్బంది, అధికారులు అహర్నిశలు కృషి చేసారని కొనియాడారు.ఈ పర్యటనలో సీఎండీ తో పాటు చీఫ్ ఇంజినీర్ రూరల్ జోన్ శ్రీ పి బిక్షపతి, సూపెరింటెండింగ్ ఇంజినీర్ శ్రీ ఫ్రాంక్లిన్, డివిజనల్ ఇంజినీర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# షీ టీమ్స్. కొత్త చట్టాల పై అవగాహన

సూర్యాపేట టౌన్ %ూా% పరిది.

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 4 నిజం చెపుతా%శీ% న్యూస్

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ %ూ×% శ్రీ నీలిమ మేడం భవాని నర్సింగ్ కళాశాలలో కళాశాలలో షీ టీమ్స్ పైన, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.%ూ. ×%. నీలిమ మేడం మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో కొత్త చట్టాలపై సైబర్ నేరాలపై, షీ టీమ్స్ పైన గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా %ూువీ% కార్డ్ వివరాలు,%ూు% వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపైలి 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగేలి వేధింపులపైలి100 లికు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.

వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను %ఞా% లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.

## వరద బాధితులకు ఆహార పొట్లాలు సరఫరాకు అంబులెన్స్ లు



ఏలూరు సెప్టెంబర్ 4 (నిజం పత్రిక ప్రతినిధి) విజయవాడ వరద బాధితులకు ఆహార పొట్లాలు సరఫరాకు 2 అంబులెన్స్ లు సర్వీస్ చేయడానికి పంపించినట్లు ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి గారి పిలుపుమేరకు ఏలూరు ఎస్ఎంఎస్ అంబులెన్స్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులు 5 వేల మందికి ఆహార పొట్లాలు,సర్వీస్ చేయడానికి రెండు అంబులెన్సు పంపించినట్లు ఏలూరు నగర పాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు.శాసనసభ్యులు బడేటి చంటి పిలుపును అనుసరిస్తూ ఏలూరుకు చెందిన ఎస్ఎంఎస్ అంబులెన్స్ సర్వీస్ అధినేత రఫీ,నల్లజర్ల మీరావలి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పవర్ పేటలోని శాసనసభ్యులు బడేటి చంటి క్యాంప్ కార్యాలయం వద్ద నుండి5 వేల ఆహార పొట్లాలు,సర్వీస్ చేయడానికి రెండు అంబులెన్సు విజయవాడ పంపించామని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు అన్నారు.వరద బాధితుల సహాయార్థం దాతలు ముందుకు రావాలని శాసనసభ్యులు బడేటి చంటి పిలుపుతో ఏలూరు నగరంలో అనేకమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లక్ష మందికి పైగా భోజనం ప్యాకెట్లు, పులిహోర ప్యాకెట్లు,బ్రెడ్డు,వాటర్ బాటిల్స్, సర్వీస్ చేయడానికి అంబులెన్సులు కూడా పంపించడం జరిగిందని కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆవుపాడు మీరా,ఎస్ కే బషీర్,మౌలాలి,ఎస్.కే జావీద్,తెలుగుదేశం నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం,కంప్యూటర్ ప్రసాద్,బొద్దాని శ్రీనివాసరావు,పప్పు ఉమామహేశ్వరరావు,రెడ్డి నాగరాజు పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్. నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని సిపిఐ డిమాండ్.



నిజం న్యూస్ గూడెం కొత్తవిది మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 4)

భారత కమ్యూనిస్టు రాష్ట్రపార్టీ పిలుపు మేరకు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండల కేంద్రంలో. పెట్రోల్ డీజిల్ పెరుగుతున్న 14.రాకలా నిత్య అవసరాల సరుకులు. ధరలు తగ్గించాలని. సిపిఐ మండల కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు ఆధ్వర్యంలో. నిరసన కార్యక్రమం ద్వారా తెలియజేశారూ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం. అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై పెట్రోల్ డీజిల్ నిత్యవసరలా సరుకులు ధరల భారం మోపి కార్పొరేట్ శక్తులను... కుబేరులను చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని అన్న రూ. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ%శీ%పెట్రోల్ డీజిల్ ధరలను. జీఎస్టీ పరిధిలోకి తీసుకొని రాకుండా కార్పొరేట్ శక్తులకు ప్రజాధనం దోసి పెడుతున్నారని అన్నారు మధ్యతరగతి ప్రజలు సామాన్యులు. సంపాదించే సంపాదనలో 62%వివిధ పన్నుల రూపంలోనే ప్రభుత్వానికి తిరిగి చెల్లించాల్సి నా.పరిస్థితి వస్తుందన్నారు..పెట్రోల్ డీజిల్ ధరలునూ. జీఎస్టీ. పరిధిలోకి తీసుకొని రావాలని. పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు. తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పెట్ల పోతురాజు వంతల టిష్ బాబు గొల్లోరి శ్రీరాములు సోదునో తదితరులు పాల్గొన్నారు

## పొన్నూరులో చోరీ 16 సవర్ల బంగారం అపహరణ..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)4- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణం నిడుబ్రోలు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున ఓ ఇంట్లో చోరీ జరిగి 16 సవర్ణ బంగారం అపహరణకు గురైంది. బాధితురాలు కొమ్మరనేని విజయలక్ష్మి కథనం ప్రకారం తెల్లవారుజాము అలికిడి విని లేచి చూసేసరికి బీరువా పగల కొట్టి 16 సవర్ల బంగారాన్ని దొంగలు అపహరించుకుపోయారని తెలిపారు. అర్బన్ సీఐ రవికిరణ్ ఆధ్వర్యంలో క్లూస్ టీం వివరాలు సేకరిస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆటో బొలేరా వాహనం ఢీ పలువురికి గాయాలు.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)4- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండల పరిధిలోని జిబిసి రోడ్డు మామిడిపల్లి గ్రామం అడ్డరోడ్డు వద్ద బుధవారం ఆటో, అశోక్ లైలాండ్ వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తులకు స్వల్ప గాయాలైనట్లు స్థానికులు వెల్లడించారు. పొన్నూరు రూరల్ ఎస్సై జి,కిరణ్ బాబు ఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వరద ముంపు ప్రాంతాలలో ట్రాక్టర్ పై పర్యటించిన ఎంపీ బాలశౌరి..



నిజం న్యూస్ (మచిలీపట్నం)4 - సెప్టెంబర్

కృష్ణాజిల్లా గన్నవరం - గుడివాడ నియోజకవర్గం మధ్య పుట్టగుంట గ్రామం సమీపంలో ఉధృతంగా ప్రవహిస్తున్న బుడమేరు వంతెన వద్దకు ట్రాక్టర్ నడుపుకుంటూ వెళ్లి బాధితులను పరామర్శించిన మచిలీపట్నం ఎంపీ బాలశౌరి. ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ధైర్యం చెప్పి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. వరద ఉధృతం తగ్గిన వెంటనే పూర్తి సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గన్నవరం జనసేన పార్టీ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు , పెనమలూరు నియోజకవర్గం సమన్వయకర్త ముపాల రాజా , బాపులపాడు మండల అధ్యక్షుడు వడ్డే శివ నాగేశ్వరావు , బాపులపాడు మండల ఉపాధ్యక్షుడు భూక్య సమీర్ గారు, హనుమాన్ జంక్షన్ సిటీ అధ్యక్షులు అహ్మ ద్ , బాపులపాడు మండల ప్రధాన కార్యదర్శి వీరం వినయ్ , జనసైనికులు, వీర మహిళలు, పెద్దలు, గ్రామస్తులు,పాల్గొన్నారు

## కాలువలో కొట్టుకొచ్చిన గుర్తు తెలియని మృతదేహం.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)4- సెప్టెంబర్

గుంటూరు జిల్లా నంబూరు గ్రామ పరిధిలోని కాలువ లో బుధవారం గుర్తు తెలియని మృతదేహం కొట్టుకు వచ్చింది. శరీరమంతా కుళ్ళిపోయి ఉండటాన్నీ స్థానికులు గుర్తించారు. పెదకాకాని పోలీసులకు సమాచార అందించగా గుంటూరు రుద్ర చారిటబుల్ ట్రస్ట్ సిబ్బంది మృతదేహాన్ని వెలికి తీసి గుంటూరు ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించారు. పెదకాకాని పోలీసులు కేసు నమోదు చేశారు.

## జిల్లాలో రక్తహీనత నియంత్రణకు కృషి



పార్వతీపురం , సెప్టెంబర్ 4(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో రక్తహీనతను నియంత్రించేందుకు అన్ని వర్గాలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. రక్త హీనత పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని చెప్పారు. వీరఘట్టం మండలంలో బుధవారం శ్యామ్ప్రసాద్ పర్యటించి హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన మన బడి-మన తోట కార్యక్రమం, సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మన బడి %-% మన తోట కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో కలిసి విత్తనాలు నాటే కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయం నేర్చుకునేలా పిల్లలను ప్రోత్సహించారు. జిల్లాలో అన్ని పాఠశాలల ఆవరణలో కిచెన్ గార్డెన్ను పెంపొందించేందుకు ముఖ్యంగా తోటల ద్వారా పొందే పౌష్టికాహార విలువలు పిల్లలకు తెలిసే విధంగా మన బడి మన తోట కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. తోటలో కూరగాయలు, ఆకు కూరలు పండించడానికి మాత్రమే కాకుండా పండ్ల మొక్కలకు కూడా వేయాలని ఆయన సూచించారు.

జిల్లా గ్రామ పంచాయతీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ఆశావహ జిల్లా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై అన్ని స్టాల్స్ను పరిశీలించారు. స్టాల్స్లో పోషక విలువలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. రక్తహీనతను తగ్గించడంలో సహాయపడే పోషక విలువల ఆధారిత కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను వివిధ విభాగాలు ప్రదర్శించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత నియంత్రణ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. ఈ పరిస్థితిలో ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. రక్తహీనత ఉన్న సిబ్బందిని గుర్తించి, సమస్యను పరిష్కరించడానికి శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. గర్భిణుల నమోదులో జాప్యం చేయరాదని, తద్వారా సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీహెచ్డబ్ల్యూలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లు గర్భిణీలను గుర్తించడంతో పాటు సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి బాగుండాలంటే పౌష్టికాహారం తీసుకునేలా కుటుంబ సభ్యుల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి కుటుంబంలో పోషక ఆహారం విలువలను పెంపొందించాలని, కిచెన్ గార్డెన్ ఉండేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. "ఆరోగ్యకరమైన, సంపన్నమైన మరియు సాధికారత కలిగిన సంఘం కోసం ప్రతిజ్ఞ - ఆకాంక్ష నుండి స్ఫూర్తిదాయకం వరకు" అంటూ ఏర్పాటు చేసిన బోర్డుపై జిల్లా కలెక్టరు సంతకం చేశారు.

### వర్మీ కంపోస్ట్ యూనిట్ పరిశీలన

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వీరఘట్టంలోని వర్మీ కంపోస్ట్ యూనిట్ (సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్)ని పరిశీలించారు. సిబ్బంది కృషిని అభినందించి మోడల్ యూనిట్గా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లాలో 138 యూనిట్లు ఉన్నాయని, అక్టోబరు 2 నాటికి వాటన్నింటిని కార్యాచరణలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామన్నారు.

### మహిళా మార్ట్ని సందర్శన

వీరఘట్టం మండల సమాఖ్య స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా మార్ట్ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ విక్రయిస్తున్న వస్తువులను పరిశీలించి సభ్యులతో ముఖా ముఖి మాట్లాడారు. విక్రయాలు, ఇతర మౌలిక వసతులపై ఆరా తీశారు. రోజురోజుకు మరింత అనుభవాన్ని పొందాలని తద్వారా అమ్మకాలను మెరుగుపరచాలని ఆయన వారికి సూచించారు. అకౌంటింగ్ వ్యవస్థ పక్కాగా ఉండాలని అన్నారు.



జిల్లా విద్యాశాఖాధికారిణి గార పగడాలమ్మ, ఇంచార్జి జిల్లా గ్రామపంచాయతీ అధికారి కె రామచంద్రరావు, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం వినోద్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి ఎంఎన్ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 9న పార్వతీపురంలో జాబ్ మేళా

పార్వతీపురం, సెప్టెంబర్ 4(నిజం చెపుతాం ప్రతినిధి) : జాబ్ మేళా కార్యక్రమాన్ని ఈ నెల 9వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాబ్ మేళాను ఉదయం 10 గంటల నుండి పార్వతిపురం ఐటిడిఏ గిరిమిత్ర సమావేశం మందిరంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాబ్ మేళాకు కేఎల్ గ్రూప్ - అమెజాన్ సంస్థ హాజరవుతుందని చెప్పారు. రెండు వందల ఉద్యోగాలను సంస్థ నియామకం చేయనుందని ఆయన వివరించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన యువతీ, యువకులు అర్హులని ఆయన తెలిపారు. ఇంగ్లీష్ చదవడంలో పరిజ్ఞానం ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థుల వయస్సు 30 సంవత్సరాల లోపు ఉండాలని, వేతనం 16 వేల రూపాయలు నుండి 18 వేల రూపాయల వరకు ఉంటుందని ఆయన చెప్పారు. చెన్నై కేంద్రంగా పనిచేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఉద్యోగంలో భాగంగా సేకరించడం (పికింగ్), ప్యాకింగ్, అన్ లోడింగ్ కార్యక్రమాలను చేయాల్సి ఉంటుం దని జిల్లా కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో పార్వతీపురం ఐటిడిఏ నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాబ్ మేళా వివరాలకు రాము (8978878557), అశోక్ (9494777553) లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.




## కొల్లేటి గ్రామాల వరద ముంపు తీవ్రతను తగ్గించటానికి చర్యలు చేపట్టండి

**- జిల్లా కలెక్టర్ కు చింతమనేని వినతి**

ఏలూరు సెప్టెంబర్ 4 ( నిజం పత్రిక ప్రతినిధి): కొల్లేటి గ్రామాల వరద ముంపు తీవ్రతను తగ్గించటానికి చర్యలు చేపట్టండిఉప్పుటేరు వద్ద సత్వర చర్యలు చేపట్ట మని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వీ కి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. ఏలూరు రూరల్ మండల పరిధిలోని కొల్లేటి లంక గ్రామాల్లో బుధవారం ఉదయం అధికారులతో కలిసి పర్యటించారు.రామిలేరు, తమ్మిలేరు నుంచి భారీగా వరద నీరు కొల్లేటికి చేరుతుండటంతో పలు లంక గ్రామాలు వరద ముంపు గురయ్యే ప్రమాదం ఉన్న నేపథ్యంలో దెందులూరు ఎమ్మెల్యే ఆకివీడు మండలం ఉప్పుటేరు బ్రిడ్జి వద్ద పరిస్థితిని



స్వయంగా పరిశీలించారు.కొల్లేరు నుంచి వచ్చే వరద నీరు సముద్రంలో కలిసే మార్గంలో ఉప్పుటేరు బ్రిడ్జి పాత్ర ఎంతో కీలక మని,బ్రిడ్జి వద్దకు చేరుకోవటానికి మార్గం సుగమంగా లేనప్పటికీ ప్రమాదకరం అయినప్పటికీ ప్రజల కోసం రైల్వే లైన్ మార్గం ద్వారా నడుచుకుంటూ ఉప్పుటేరు బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఉప్పుటేరు బ్రిడ్జి వద్ద వరద నీరు పారటానికి అవకాసం లేకుండా గుర్రపుడెక్కతో పూర్తిగా నిండి పోయి అవరోధాలు కలిగి ఉండటాన్ని గమనించారు. అనంతరం కోమటి లంక గ్రామంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వీ, ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ లతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీటి తీవ్రతను, చేపట్టవలసిన రక్షణ చర్యలపై అధికార యంత్రాంగంతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చర్చించారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేటి గ్రామాలను వరద ముంపు నుంచి రక్షించాలి అంటే అత్యంత కీలకమైన ఉప్పుటేరు బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహానికి అవరోధంగా భారీ స్థాయిలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించాలని అధికారులకు సూచించారు. లేని యెడల వరద నీరు సముద్రంలోకి పోయే మార్గం లేక లంక గ్రామాలను వరద నీరు ముంచెత్తే ప్రమాదం ఉందని, ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే చర్యలు చేపట్టేలా ఇరిగేషన్ సహా సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఉప్పుటేరు బ్రిడ్జి వద్ద ఉన్న ప్రస్తుత దుస్థితిని ఫోటోల ద్వారా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు ఎమ్మెల్యే చింతమనేని స్వయంగా వివరించారు. లంక గ్రామాల్లో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. అదే విధంగా వరద ముంపు ప్రమాదం తప్పే వరకు లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు ఎవ్వరూ కూడా తగిన జాగ్రత్తలు లేకుండా ఎర్లు దాటే ప్రయత్నాలు ఎవరూ చేయకూడదని, స్థానిక కూటమి నాయకులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అధికారులతో సమన్వయ పర్చాలని, లంక గ్రామాల ప్రజలకు కూటమి ప్రభుత్వం తరపున అన్ని విధాల అండగా ఉంటామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వేట్రి సేల్వీ మాట్లాడుతూ వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కబ్జాకు గురవుతున్న స్మశాన వాటికను కాపాడండి



ఆదోని సెప్టెంబర్04 (నిజం చెబుతాం) పట్టణంలో హిందూ స్మశాన వాటికలో అంతర్భాగమైన వీరశైవ రుద్రభూమి ప్రహరీ గోడ చుట్టూ ఆక్రమణలకు గురి అవుతుందని కొందరు వీరశైవులు ఆరోపిస్తున్నారు అదేవిధంగా రుద్రభూమి యందు కైకర్యాలకు వెళ్ళినప్పుడు అక్కడ చుట్టుపక్కల నివాసం ఉంటున్నవాళ్ళు కొంతమంది రెచ్చగొట్టే విధంగా మహిళలు ప్రవర్తిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు వీరశైవులు నియమించినటువంటి బస్సు డ్రైవరును మట్టి గుంతతవ్వే సిబ్బందిని భయాందోళనలకు గురిచేసే విదంగా మాట్లాడుతున్నారని తెలిపారు సంబంధిత అధికారులు సమస్యను పరిస్కారం చేయాలని కోరుతున్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో బ్లీచింగ్, సున్నం పంపిణీ.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)4- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలంలోని తాడిపర్రు, దండమూడి, ఆరెమండ, గ్రామాలలో బుధవారం పొన్నూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో సచివాలయాల్లో సున్నం, బ్లీచింగ్ పంపిణీ చేశారు. అకాల వర్షాలకు ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులలో భాగంగా సున్నం, బ్లీచింగ్ పంపిణీ చేస్తున్నట్లు మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు మీడియాకి తెలిపారు.జిల్లా నాయకులు మేకల రామయ్య,మండల నాయకులు చందు శివ కోటేశ్వరావు, పచ్చలతాడిపర్రు గ్రామ అధ్యక్షులు వేంపాటి రాజేష్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల ప్రజలు జనసేన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రత తో ఆరోగ్యం..సూపర్వైజర్ సంపూర్ణ.



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)4- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్యానికి మూల సూత్ర మని చింతలపూడి అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ సంపూర్ణ అన్నారు.పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలో బుధవారం పోషణ్ పక్వాడ మాసోత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.వైద్య శిబిరం నిర్వహించి అంగన్వాడి పరిధిలోని ప్రజలకు పోషణ్ పక్వాడ మాసోత్సవాల ప్రాధాన్యతను వివరించారు.హ్యాండ్ వాష్,మొక్కలు నాటడం కార్యక్రమాలు చేపట్టారు.ప్రజలకు ఆరోగ్య సూత్రాలను వైద్య సిబ్బంది వివరించారు.

## ద్వారకాతిరుమల పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

ఏలూరు సెప్టెంబర్ 4( నిజం పత్రిక ప్రతినిధి) : ద్వారకాతిరుమల పంచాయతీ కార్యాలయంలో విధులు దుర్వినియోగానికి సంబంధించి గ్రామపంచాయతీ కార్యదర్శి జిల్లా పంచాయతీ అధికారి తూతిగ శ్రీనివాస విశ్వనాథ్ సస్పెన్షన్ వేటు వేశారు. గ్రామ పంచాయతీకి చెందిన నిధులు రు.2 కోట్ల3 లక్షల 15 వేల రూపాయల నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు పలు ఆరోపణలు, ఫిర్యాదులు రావడంతో విచారణ అనంతరం తాత్కాలికంగా విధుల నుండి తొలగించినట్లు తెలిపారు.

## ప్రజలకు రోగాలు అంటగడుతున్న మున్సిపల్ అధికారులు..





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)4- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు నుండి పొన్నూరు -చందోలు వెళ్లి ప్రధాన రహదారి (డంపు యార్డ్ పక్కన) మార్జిన్ లో పొన్నూరు పట్టణంలోని వ్యర్థాలను మున్సిపల్ అధికారులు కుప్పలు తెప్పలుగా పడవేస్తున్నారు.వందలాది వాహనదారులు ఈ రహదారిలో ప్రయాణం చేస్తుంటారు.వ్యర్థాల దుర్వాసనకి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.వ్యర్థాల వలన వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని ప్రక్కన ఉన్న కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ప్రభుత్వ బినామీ పట్టాల విక్రయాలు జోరుగా సాగుతోందా?

పట్టణం చుట్టు ప్రక్కలఉన్న ప్రభుత్వ భూములకు బినామీ పట్టాలతో లక్షలు సంపాదించిన ఓ రెవెన్యూ అధికారి

అనర్హులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేసి అర్హులైన వారికి ఇవ్వాలని పలువురు డిమాండు

ఆదోని సెప్టెంబర్04 (నిజం చెబుతాం) పట్టణం చుట్టుపక్కల ఉన్న కొన్ని విలువైన ప్రభుత్వ భూములను నిజమైనలబ్ధిదారులకు, ఇళ్లులేని నిరుపేద ప్రజలకు ఇంటి నివేశన స్థలపట్టాలు మంజూరు చేయకుండా ఎక్కువశాతం బినామీలకు,అనర్హులకు,సానుభూతిపరులకు,చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి ఇంటి నివేశ స్థల పట్టాలను మంజూరు చేసినట్లు ప్రచారం జరుగుతోంది అసలైన లబ్ధిదారులు కొందరైతే అనర్హులే ఎక్కువగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది ఎందుకంటే పట్టాలు ఇచ్చి ఏళ్లు గడిచినా కొందరు ఎలాంటి ఇళ్లను నిర్మించకుండా లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నట్లు సమాచారం గత ప్రభుత్వం లో ఉన్న ఓ రెవెన్యూ అధికారి కనుసన్నల్లోనే అంతా జరిగినట్లు ఆదోని ప్రజలు కోడై కూస్తున్నారు అనర్హత కలిగిన అలాంటి పట్టాలను గుర్తించి అధికారులు రద్దుచేసి ఇళ్లు లేని నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు దశాబ్దాలు గడిచిన ఆదోని పేద ప్రజలకు ఇల్లు కల మాత్రం నెరవేరడం లేదని ఆవేదన చెందుతున్నారు ఎందుకంటే అధికారంలో ఉన్న నాయకులు తమ రియల్ ఎస్టేట్ వాటాల కోసం ఎక్కడో వందల ఎకరాల భూములు కొని అరకొర వసతులతో ఇళు నిర్మాణాలు చేపట్టడం వాటిని మధ్యలో వదిలేయడం అవి కొన్నేళ్లకు నిరుపయోగంగా మారడం ఆదోనిలో పరిపాటిగా మారిందని అంటున్నారు, పేద ప్రజల ఇళ్లు మాత్రం దశాబ్దాలు గడిచిన ఉపయోగంలోకి మాత్రం రావడం లేదని ఆవేదన చెందుతున్నారు కోట్లాది రూపాయలు విలువైన స్థలాల్లో మాత్రం ఎక్కువశాతం అనర్హులకు, ఇళ్లు ఉన్నవారికి బినామీ పట్టాలను మంజూరు చేయడం వాటి ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా జరిగిందని ప్రచారం జరుగుతోంది పట్టణం చుట్టూ ఉన్న సర్వే నెంబర్లలో 152,200,630ఏ 634బి 565,439,లో గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను నేడు ఒక్కో పట్టాను 4నుండి 5లక్షలకు అమ్ముతున్నారు కొందరు గత ప్రభుత్వంలో ఓ రెవెన్యూ అధికారి ప్రభుత్వపట్టాల దందా వ్యాపారంతో లక్షలు సంపాదించినట్లు ఆరోపణలు వచ్చాయి కొందరు నిజమైన లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాలు ఉన్నాయో లేదోనని తహసీల్దార్ కార్యాలయం చుట్టు తిరుగుతున్నారు అయితే సంబంధిత రెవెన్యూ అధికారులు మాత్రం ఫైళ్ళు లేవంటూ చేతులెత్తేస్తున్నారు గత ప్రభుత్వం లో ఉన్న రెవెన్యూ అధికారి ఇప్పటికి ఫైళ్లను తహసీల్దార్ కార్యాలయంలో అప్పగించక తన వ్యక్తిగత ఛాంబర్ కు వేసిన తాళాలు వేసినట్లుగానే మరి గతంలో కొందరు సంబంధంలేని వ్యక్తులు ఆఫీసులో వెళ్లి ఫైళ్లను వెతికిన విషయం విదితమే దానిపై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం తో అగదిలో ఫైళ్లు ఉన్నాయా లేదా అనేది తెలియాల్సిఉంది అయితే ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులు అగదిని తీయడానికి ఎందుకు సాహసించడం లేదని ప్రజలు అంటున్నారు అదేమైనా ఆయన వ్యక్తిగత కార్యాలయమా?ప్రభుత్వ కార్యాలయమా?అంటూ ప్రశ్నిస్తున్నారు అధికారుల తీరుపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు అయితే నేడు ప్రభుత్వం మారడంతో బినామీ పట్టాదారుల్లో భయం నెలకొనడంతో ఒక్కసారిగా పట్టాదారులు ఎక్కువశాతం అమ్మకాలకు సిద్ధమయ్యారు నిబంధనలు ప్రకారం గడువులోగా ఇళ్లు నిర్మించుకోలేని వారి పట్టాలను అధికారులు రద్దుచేసి నిజమైన ఇళ్లు లేని అర్హత కలిగిన వారికి కేటాయించాలని డిమాండు చేస్తున్నారు

## వరద బాధితులకు విజ్ఞాన్స్ వర్సిటీ చేయూత





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)4- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విజయవాడలోని వరద బాధితులకు చేయూతగా ఆహారాన్ని అందించామని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ నుంచి వరుసగా రెండో రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన 6 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ తరుపున వరద బాధితుల కోసం 10వేల కిచిడీ, పెరుగన్నం, వాటర్ ప్యాకెట్లను ప్రత్యేకంగా ప్యాకెంగ్ చేయించి బాధితులకు అందించామన్నారు. ఇది కష్ట సమయమని, ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన తరుణమన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు ఎవరికీ రాకూడదన్నారు. అలాగే ప్రజలందరూ మానవసేవే మాధవసేవ అనే సిద్ధాంతంతో ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## డౌనూరులో నిర్మాణానికి నోచుకోని కాఫీ శుద్ధి కర్మాగారం



నిజం

న్యూస్ గూడెం కొత్తవీధి అల్లూరి జిల్లా( సెప్టెంబర్ 4)

-నిర్మాణ పనులు ప్రారంభించి గిరిజనులకు మేలు చేయండి.

ఆదివాసి సమక్ష అధ్యక్షుడు రామ్ గోపాల్ డిమాండ్.

చింతపల్లి జి.కె వీధి సెప్టెంబర్ 4 (ప్రభ న్యూస్):- సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం పనులను వెంటనే ప్రారంభించి కర్మాగారం నిర్మాణం పూర్తి చేయాలని రామగోపాల్, అధ్యక్షుడు,భారతీయ ఆదివాసుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ కోరారు. పత్రికల వారితో మాట్లాడుతూ గిరిజన రైతులు పండిస్తున్న కాఫీని గత కొన్ని సంవత్సరాల నుండి గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేస్తూ అరకు కాఫీ పేరిట దానిని దేశీయంగా,అంతర్జాతీయంగా అమ్మకాలు చేస్తూ లాభాలు పొందుతోంది. అయితే గిరిజన సహకార సంస్థ కు కాఫీ శుద్ధి కర్మాగారం లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థకు నర్సీపట్నంలో గల కాఫీ శుద్ధి కర్మాగారంపై తాము గిరిజన రైతులు నుండి కొనుగోలు చేసిన కాఫీని శుద్ధి చేయించడానికి ఆధారపడుతుండేది.ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ మొదట తమ తోటలలోని కాఫీని శుద్ధి చేసుకుని తర్వాత జిసిసి కాఫీని శుద్ధి చేసేది.దీని వలన అంతర్జాతీయ విఫణిలో కాఫీకి మంచి ధరలు ఉన్నప్పుడు సకాలంలో తాము గిరిజన రైతుల నుండి కొనుగోలు చేసిన కాఫీని శుద్ధి చేసి అమ్మకాలు జరుపలేక జిసిసి నష్టపోయేది. ఈ సమస్యను గమనించి తాను గిరిజన సహకార సంస్థ మునుపటి వైఎస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు.దానికి స్పందించిన వైఎస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గిరిజన సహకార సంస్థ,ఆంధ్రప్రదేశ్ వారు నర్సీపట్నంలో సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు చేయగా గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.తర్వాత దానిని డౌనూరు గ్రామం,కొయ్యూరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఏర్పాటు చేయడానికి మరలా అనుమతి తీసుకున్నారు.కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటు విషయంలో పురోగతి ఏమిటో తెలుసుకోవాలనే ఆలోచనతో సమాచార హక్కు చట్టం ధరఖాస్తు ద్వారా జిసిసి నుండి సమాచారం తీసుకున్నాను. దానిలో గిరిజన సహకార సంస్థకు సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయడానికి అనుమతి ఇస్తూ సమీకృత కాఫీ శుద్ధి కర్మాగారం ఏర్పాటు కొరకు రెండున్నర కోట్లు రూపాయలు,కాఫీ రోస్టింగ్ మరియు గ్రైండింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి కోటి రూపాయలు మంజూరు చేస్తూ తేదీ: 20-3-2021 జిసిసి పిడి అక్కౌంట్ కు నగదు జమ చేసారని తెలిసింది.నిధులు మంజూరు చేసి కర్మాగారం నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని భారతీయ ఆదివాసుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు గడుతూరి రాంగోపాల్ డిమాండ్ చేశారు.

## జాతాపు భాషలో జాతీయ భాష బోధన



బెస్ట్ టీచర్ అవార్డుకు ఎంపికైన వై. ప్రవీణ్ కుమార్

పార్వతీపురం సెప్టెంబర్ 4,(నిజం చెపుతాం ప్రతినిధి) :

ఈయన తరగతి రూం లోకి ప్రవేశిస్తే చాలు పిల్లల మోహం లో సంతోషం, నవ్వులు, హిందీ సబ్జెక్టు ఎప్పుడు వస్తుందో చూస్తుంటారు. విద్యార్థులకు ఎటువంటి ఒత్తిడిలేని విద్యని అందించడం ఆయన ప్రత్యేకత. జాతపు భాషతో జాతీయ భాషను(హిందీ) భాష భోదించడం ఆయన ప్రత్యేకత. ఎస్సీఈఆర్టీ తో ఎన్నో వర్క్ షాప్ లు , ట్రాయిట్ షాప్ లో పాల్గొని హిందీ పుస్తకాల రచన లో కూడా భాగమయ్యారు. స్కూలు పిల్లలతో తాను పిల్లాడై మమేకమై విద్యా బోధించడం ఆయన ప్రత్యేకత. పాఠశాల అభివృద్ధికి తాను వంతు కృషి ఎప్పుడు ఉంటుంది. ఆయనే వై. ప్రవీణ్ కుమార్, ఎస్ ఏ (హిందీ) గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలపార్వతీపురం.

## బాపట్ల మాజీ ఎంపీ, వైసీపీ నేత నందిగం సురేశ్ కోసం..

పోలీసులు గాలిస్తున్నారు. మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయం పై దాడి కేసులో ఆయనపై ప్రధానంగాఅభియోగాలున్నాయి. దీంతో సురేశ్ను అరెస్ట్ చేసేందుకుపోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు సురేశ్ నివాసానికివెళ్లారు. అయితే అక్కడ నందిగం సురేశ్ లేరు. అంతేకాదురెండు రోజులుగా సురేశ్ అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలిసింది.

దీంతో సురేశ్ కోసం గాలిస్తున్నారు. నందిగం సురేశ్ ఎప్పుడుకనిపించినా అరెస్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.మరోవైపు నందింగం సురేశ్ హైకోర్టు లో దాఖలు చేసినపిటిషన్ పై ఆయనకు ఎదురు దెబ్బ తగిలింది. తాముసుప్రీంకోర్టుకు వెళ్లేందుకు 2 వారాల సమయం కావాలన్నఅభ్యర్థనను హైకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. దీంతోనందిగం సురేశను అరెస్ట్ చేసేందుకు పోలీసులుప్రయత్నిస్తున్నారు. అయితే వైసీపీ (%ఎజూ%) నేతలకు కూడాసురేశ్ టచ్లో లేరని తెలుస్తోంది. రెండు రోజులుగా సురేశ్ ఫోన్లుస్విచ్ ఆఫ్ చేసినట్లు వైసీపీ శ్రేణులు చెబుతున్నారు. కుటుంబసభ్యులకు సైతం సమాచారం ఇవ్వకుండా సురేశ్ అజ్ఞాతంలోవెళ్లారని అంటున్నారు.

## హత్య కేసులో నిర్దోషులుగా తీర్పు వెలువడడంతో న్యాయవాదికి సన్మానం

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 4 నిజం చెపుతా%శీ% న్యూస్

కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన పదేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో సోమ గాని ఉదయ్, చెరుకు రణదీర్, కైసర్, సాజిద్,లపై అభియోగ మోపబడిన కేసులో ప్రముఖ న్యాయవాది పొదిల ప్రదీప్ కుమార్ కేసును వాదించడం తో సూర్యాపేట జిల్లా కోర్టు వద్ద నిర్దోషులు, వారి బంధువులు న్యాయ వాది పొదిల ప్రదీప్ కుమార్ ని బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ప్రజలకు న్యాయం చేయడంలో ముందుంటారని, ఏ సమయంలోనైనా స్పందిస్తారని అన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. న్యాయవాది ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలకు కేసుల విషయానికి సంబంధించి సహాయం చేయడంలో ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కంచర్ల సతీష్ కుమార్, మానన్ హనుమాన్ సింగ్, బి సుజాత, రాజు, కొంపెల్లి హరీష్, నిర్దోషుల మిత్రులు, కుటుంబ సభ్యులు, చిలుక మర్రి శ్రీనివాసచారి, ఇంద్రాల గురుస్వామి, గోపగాని వెంకన్న, బాసాని రామదాస్, పాలకూరి సైదులు, కుంభం నాగయ్య, సిరికొండ నాగయ్య, కంచర్ల రామారావు, దాసరి శ్రీనివాస్, వర్దెల్లి క్రాంతి, నజీర్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

పెన్ పహాడ్ సెప్టెంబర్ 4( నిజం చెపుతాం ): మండల పరిధిలోని తంగెళ్ళగూడెం గ్రామంలో రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు కాకునూరి వెంకటేష్ కుటుంబాన్ని మాజీ పార్లమెంట్ మెంబర్ బడుగుల లింగయ్య యాదవ్,ఎంపీపీ నెమ్మాది బిక్షం, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు మృతుని కుటుంబ సభ్యులను కుటుంబ పెద్ద బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ యూత్ అధ్యక్షులు కాకునూరి నాగరాజుగౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం ఇచ్చారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

## సింగం అంజయ్య మృతి బాధాకరం

పెన్ పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 4 నిజం చెపుతాం:సింగం అంజయ్య మృతి బాధాకరమని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన సింగం అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన దశదిన కార్యక్రమానికి బుధవారం హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సైబర్ నేరాలకు గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి పిర్యాదు చేయండి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



సిరిసిల్ల, సెప్టెంబర్ 4(నిజం చెపుతాం)ప్రజలు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతున్నారని,మల్టీ లెవల్ మార్కెటింగ్ ల పేరుతో మోసాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని,తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభాలు అంటూ మోసపూరిత ప్రచారాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఈజీ మనీ ఆశలో పడి మోసపోవద్దని ఎస్పీ తెలిపారు.జిల్లాలో కొంత మంది ఎలక్ట్రానిక్ షాప్ యజమానులు,వ్యాపారస్తులు మల్టీ లెవల్ మార్కెటింగ్ కి పాల్పడుతూ వివిధ పేర్లతో ప్రజల వద్ద డబ్బులు తీసుకొని రెండు సంవత్సరాలకు రెట్టింపు డబ్బులు ఇస్తామని మోసాలకు పాల్పడుతున్నారాని పోలీస్ శాఖ దృష్టి కి వచ్చిందని అలాంటి వారి సమాచారం పోలీస్ వారికి అందించాలని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజల అమాయకత్వం ఆర్థిక నేరగాళ్ల పట్ల పాలిట వరంగా మారిందని,ఈజీ మనీ/ఫాస్ట్/ క్విక్/ ఇన్ స్టంట్ మనీ (సులువుగా/ ఆయాచితంగా వచ్చే డబ్బు)కు ఆశపడి ఎంఎల్ఎం (మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీమ్) మోసాల భారిన పడి భారీగా నష్టపోతున్నారు.మోసపూరిత మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీమ్ (గొలుసుకట్టు వ్యాపారం)లలో మొహమాటానికి పోయి తెలిసిన వారిని చేర్పించడం ద్వారా సన్నిహితులతో సత్సంబంధాలు దెబ్బతింటయని, ఎంఎల్ఎం స్కీమ్ లలో మోసపోయే వారికి అసలు ఈ స్కీమ్ వెనుక సూత్రధారి ఎవరనే విషయం ఎప్పటికీ తెలియదని,ఈ గొలుసుకట్టు స్కీమ్ లు ఎప్పుడు, ఎక్కడ తెగుతాయో ఎవరికీ తెలియదని,అనుకున్నంత మొత్తంలో డబ్బు రాగానే ఎంఎల్ఎం స్కీమ్ ను నడిపిస్తున్న వారు బోర్డు తిప్పేస్తారని, అందులో చేరిన వారంతా బాధితులుగా మిగిలిపోతారని ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు ఇస్తామనే ప్రకటనలను నమ్మి మీ కష్టార్జితన్ని కోల్పోవద్దని,సైబర్ నేరాలకు గురైతే వెంటనే సైబర్ ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి పిర్యాదు చేయాలనీ ఎస్పీ తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత



ముస్తాబాద్, సెప్టెంబర్ 4, (నిజం చెపుతాం) ముస్తాబాద్ మండలంలోని ఆవునూరు గ్రామానికి చెందిన బత్తుల మల్లేశంకు గొర్రెలు కాసుకుంటు జీవనం సాగిస్తున్నారు. నిన్నటి రోజున కురిసిన వర్షానికి విద్యుత్ షాక్ తో 13 గొర్రెలు చనిపోవడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, మల్లేశం కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా మాజీ జడ్పిటిసి గుండం నరసయ్య, వేణు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## నష్ట పరిహారం అందజేసిన ప్రభుత్వ విప్

చందుర్తి, సెప్టెంబర్ 4(నిజం చెపుతాం) గత మూడు రోజుల క్రితం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి నేరళ్ల సరోజన, మల్యాల రాజేశం లకు చెందిన ఇల్లు కూలిపోగా బుధవారం ప్రభుత్వం తరపున 50,000 రూపాయల చెక్కులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు అందజేసారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కే కే మహేందర్ రెడ్డి:



ముస్తాబాద్, సెప్టెంబర్ 4, (నిజం చెపుతాం) ముస్తాబాద్ మండలం నామాపూర్ లో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కే కే మహేందర్ రెడ్డి ఇటీవల అనారోగ్య కారణంగా బిట్ల నర్సింలు భార్య బాల్ నరసవ్వ మరణించడం జరిగింది, ఇట్టి విషయం తెలుసుకున్న సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి, వెలుముల రాంరెడ్డి, నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే భాను రెడ్డి, మాదాస్ అనిల్, దీకొండ దశరథం, నామాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు శివ, చిట్టబోయిన దేవయ్య, లక్ష్మణ్, మహేందర్, పోతారం నవీన్, వంశీ, నవీన్, కుమార్ తధితరులు పల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ అజరుద్దీన్ నియామకం



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 4, (నిజం చెపుతాం) నేషనల్ హ్యూమన్ రైట్స్, జస్టిస్ మూమెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శిగా చందుర్తి మండలం సనుగుల గ్రామానికీ చెందిన మొహమ్మద్ అజారుద్దీన్ ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నియమించిన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హమీద్ కి, జాతీయ అధ్యక్షుడు, మొహమ్మద్ అర్షద్ ఖాన్ కి జాతీయ చీఫ్ సెక్రటరీ, సయ్యద్ షబ్బీర్ అలీ మదానిలకి, తన ఎన్నికకు సహకరించిన, సభ్యులకు ధన్యవాదాలు తెలియ జేసారు.

## చిర్కపల్లి గ్రామంలో కూలిపోయిన ఇండ్ల యజమానులను పరామర్శించిన: సిపిఎం



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 04అదేవిధంగా ఏదుల స్థానిక తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.చీర్కపల్లి గ్రామంలో ఈ మధ్యకాలంలో అకాల వర్షాలకు ఇల్లు కూలిపోయిన ఇంటి యజమానులతో భారత కమ్యూనిస్టు పార్టీ మార్టిస్టు (సిపిఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ గారు మాట్లాడుతూ.....ప్రభుత్వం తక్షణమే ఇండ్లు కూలిపోయిన వారికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలి అన్నారు. అలాగే ప్రధానమంత్రి యోజన పథకం కింద కొత్త ఇల్లు మంజూరు చేయవలసి ఉందన్నారు రెవెన్యూ శాఖ మంత్రి ఈరోజు ఒక ప్రకటన చేశారు కోల్పోయిన ఇండ్ల వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు మంజూరు చేసేది కాదు ప్రధానమంత్రి హవాజ్ యోజన పథకం స్కీం కింద కేంద్ర ప్రభుత్వం అలాగే రాష్ట్ర ప్రభుత్వం రెండు కూడా 15 లక్షలు మంజూరు చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు మొత్తం 15 లక్షలు ఇవ్వాలని వారు అన్నారు ఈ పేద ప్రజలకు అమౌంటు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని వారు అన్నారు.అంతేకాదు వనపర్తి జిల్లాలో వివిధ ప్రాంతాలలో గ్రామాలలో అదేవిధంగా పంటను వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలని వారు అన్నారు. తక్షణమే రెవెన్యూ శాఖ అధికారులు ఇండ్లు కోల్పోయిన వారికి బియ్యం ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీలు ఉచితంగా బియ్యం ఇవ్వాలని అదేవిధంగా సరుకులు ఇవ్వాలని ఇండ్లు కోల్పోయిన వారికి తక్షణ పరిహారం ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని వారు అన్నారు.రైతుల పంటలకు కూడా భారీగా నష్టం జరిగిందని అన్నారు ఉమ్మడి జిల్లాలో 20 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు ఈ వనపర్తి జిల్లాలో 20 ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు తక్షణమే వ్యవసాయ అధికారులు అదేవిధంగా రెవెన్యూ అధికారులు సర్వేనెంబర్లు ఆధారంగా నివేదిక తయారు చేయాలన్నారుగ్రామసభలు నిర్వహించాలి అదేవిధంగా టాం టాం నిర్వహించి వాస్తవ నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని అన్నారు ఒక ఎకరాకు 25 వేలు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని వారు డిమాండ్ చేశారు.అకాల వర్షానికి ఇల్లు కూలిపోయిన వారికి తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేయాలి ఉచిత భోజన వసతి కూడా కల్పించాలని ప్రభుత్వపరంగా ఉపాధి పని కూడా మొదలు పెట్టాలని వారు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు కార్యకర్తలు గడ్డికోపుల్ల మహేష్. రాజశేఖర్. దేవేందర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులతో మమేకమై విద్యను బోధించాలి

### - జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మంతటి నారాయణ.



అచంపేట్ సెప్టెంబర్ 04 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-విద్యార్థులు ఏ దేశానికైనా భవిష్యత్తు వారు ముందుకు సాగడానికి ఒక విశ్వసనీయమైన గురువు అవసరం.అకాడమిక్ పాఠ్యేతర కార్యకలాపాలతో వారికి మార్గ నిర్దేశం చేసే ఉపాధ్యాయుడు అవసరం. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రేరేపించి జీవితంలో గొప్పతనాన్ని సాధించేందుకు వారిలోని ఉత్తమమైన వాటిని వెలికి తీస్తారు.విలువలు జ్ఞానాన్ని అందించడమే కాకుండా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆధునిక సవాళ్ల వాటినీ పరిష్కరించే పద్ధతుల ద్వారా మార్గ నిర్దేశం చేయాలి.ఏ విద్యార్థికైనా ఉపాధ్యాయుడు గుండెకాయ లాంటి వాడు.సబ్జెక్టులపై విపరీతమైన కమాండ్ ఉన్న వ్యక్తులు.ఉపాధ్యాయులు నిరంతరం చదివే పద్ధతులను ఉపయోగిస్తూ వారి జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలి. మంచి స్వరం అనుసరణకు అధిక గ్రహణశీలతతో ఉపాధ్యాయులు వివిధ పరిస్థితులలో సరళంగా ఉండాలి.ఉల్లాసమైన ముఖాలతో ఉపాధ్యాయ వృత్తిలో చేరుకోదగిన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండాలి.పిల్లలు మంచి పౌరులుగా ఎదగడానికి సహాయం చేయడం ద్వారా ఉపాధ్యాయుడు ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చగల వ్యక్తి ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయుడు ఉన్నత స్థాయి సమగ్రతను కలిగి విద్యార్థులకు మంచి రోల్ మోడల్ గా ఉండాలి.అదేవిధంగా నిర్ణయాత్మక వైఖరి అందరితో స్నేహపూర్వకంగా ఉండాలి. సమర్థవంతమైన బోధనకు అద్భుతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలు అవసరం.కాబట్టి ఉపాధ్యాయుడు బలమైన సంభాషణ కర్తగా ఉండాలి. ప్రభావంతమైన ఉపాధ్యాయుడు నిరంతరం అభివృద్ధి చెందుతున్న వాతావరణాన్ని మార్చడానికి అనువుగా ఉండి తమ బోధన వ్యూహాలను అభ్యసాలను ఎప్పటికప్పుడు మార్చుకోవాలి.కంప్యూటర్ల ద్వారా జ్ఞానానికి పూర్తి ప్రాప్తిని అందించడం డిజిటల్ టెక్నాలజీ యొక్క ఆకస్మిక ఆవిర్భవము అటువంటి క్లాసిక్ ఉదాహరణ ఉపాధ్యాయులు రెండో ఆలోచనలే లేకుండా మార్పులకు అలవాటు పడి తమను తాము అప్డేట్ చేసుకోవాలి. ఉపాధ్యాయుడు అద్భుతమైన తరగతి గదిలో ఉనికితో నిమగ్నమై అన్ని సమయాలలో సృజనాత్మక అభ్యస సెషన్లు ఏర్పాటు చేసుకోవాలి. ఉపాధ్యాయుడు ఏ వయసులో ఉన్నప్పటికీ సహనాన్ని అలవర్చుకొని చాలా సవాల్ గా ఉన్న సమయాల్లో కూడా ప్రశాంతంగా కంపోజ్డ్ గా ఉండాలి. భారత దేశ భవిష్యత్తు తరగతి గదిలో పునః నిర్మాణం జరుగుతుంది, మన భారత దేశ చరిత్ర, సంస్కృతి,సంప్రదాయాలు, దేశ భక్తి,విలువలు బోధించాలి నేర్చుకోవాలనే ప్రేమతో విద్య పట్ల అంకితభావం కలిగి ఉండి ముఖ్యమైన నైపుణ్యం,జ్ఞానాన్ని విస్తరించి విద్యార్థులకు అందించాలి. ఉపాధ్యాయుడు అకాడమిక్ సిలబస్ మాత్రమే బోధించకుండా విద్యార్థుల జీవితాలను మార్చే వ్యక్తి ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయుడు పిల్లలకు విద్యా జ్ఞానాన్ని అందించే ప్రాథమిక వ్యక్తి. తల్లిదండ్రుల తో పాటు వారు తమ జీవితమంతా జ్ఞానాన్ని బోధించడం ద్వారా ఉత్తమ మార్గదర్శకత్వాన్ని అందించాలి. ఉపాధ్యాయుడు ఇంటర్ ఆక్టివ్ ఆక్టివిటీలతో ఉపన్యాసాలను మరింతగా ఆనందదాయకంగా చేయడం ద్వారా విద్యార్థులు నేర్చుకోవడం మరింత సరదాగా మార్చాలి. ఉపాధ్యాయులు పిల్లలను ప్రోత్సహించాలి. కీప్ ఇట్ అప్ మంచి పని బాగా చేశారు మొదలైన పద బంధాలతో వారిని అభినందించాలి.తరగతి ప్రారంభంలో సస్పెన్షన్ను సృష్టించి ఇది మొత్తం సెషన్ లో విద్యార్థులను కట్టిపడేస్తుంది.పిల్లలకు ఎక్కువ కాలం ఆసక్తి ఉండేలా పాఠాలు బోధించాలి.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం

### - వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్,లక్కాకుల సతీష్




(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 4నిన్నటి రోజున మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలు వస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడున్నారు అని అడుగుతున్నారు అయ్యా నిరంజన్ రెడ్డి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అకాల వర్షాల కారణంగా ఖమ్మం జిల్లాలో పర్యటించారు మంత్రులు ఎమ్మెల్యేలు మీ నియోజకవర్గంలో అకాల వర్షాల కారణంగా ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవాలని రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేయడం జరిగింది ప్రజలకు ఎవరికీ ఏ హాని జరగకుండా మంత్రులు గాని ఎమ్మెల్యే గాని ఎప్పటికప్పుడు సమాచారం తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునివ్వడం జరిగింది కానీ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన బట్ట కాల్చి మీదేసినట్టు మాట్లాడుతున్నారు మా ఎమ్మెల్యే మెగా రెడ్డి వనపర్తి నియోజకవర్గం లో అకాల వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయిన వారికి మనోధైర్యం ఇస్తూ లోతట్టు ప్రాంతంలో ఉన్న వారిని ఎప్పటికప్పుడు అధికారులను వెంబడి పెట్టుకుని నియోజకవర్గంలో చెరువులు గాని గుంటలు గాని ఎక్కడ ఏ ప్రమాదం జరగకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాలని అన్నారు అకస్మాత్తుగా వచ్చిన వర్షాలకు కొట్టుకపోయిన బాధితులను టిఆర్ఎస్ నాయకులు పరామర్శించకుండా కాంగ్రెస్ పార్టీ మీద బట్ట కాల్చి మీనేయడం సరైన పద్ధతి కాదన్నారు రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు ఖమ్మం జిల్లాలో ఒక యువ శాస్త్రవేత్త ఓ సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా రోడ్డు మార్గంలో వర్షంలో చిక్కుకుపోయి పైనుంచి చెరువులు అకస్మాత్తుగా తెగడంతో ఆమె కొట్టుకపోయింది వారికి సానుభూతి తెలుపకుండా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మీద బట్ట కలిసి మీనేస్తున్నారు దీన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడుతున్నారు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేయడం జరిగింది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధికారం పోయిన తర్వాత ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది మీ నాయకుడు కేసీఆర్ ఏనాడైనా బాధితులను పరామర్శించాడా పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఏనాడైనా వరద ప్రమాద బాధితులను పరామర్శించారా ఈరోజు టిఆర్ఎస్ పార్టీ నాయకులు నీతి సూత్రాలు చెబుతున్నారు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేము ప్రజల పక్షాన ఉన్నాము ప్రజలకు దగ్గరలో ఉన్నాము ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రజల దగ్గరికి వెళ్లి ఆ సమస్యను పరిష్కరిస్తున్నాము ఖమ్మంలో యువ శాస్త్రవేత్తను కోల్పోవడం అత్యంత దురదృష్టకరమన్నారు నిరంజన్ రెడ్డి మా ముఖ్యమంత్రి గారిని మా ఎమ్మెల్యేను ఇంకొకసారి తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదు తస్మాత్ జాగ్రత్తకార్యక్రమంలో కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు చంద్రకళ ఎల్ఐసి కృష్ణ జంపన్న వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సూరి రాజసింహారెడ్డి సింగోటం నాయుడు ఆయుబ్ ఖాన్ రాములు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

## వర్షానికి కూలిన ఇల్లును పరిశీలించిన తాసిల్దార్, కాంగ్రెస్ నాయకులు




తంగళ్లపల్లి, సెప్టెంబర్ 4, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో వర్షానికి కూలిన ఇల్లును పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరమర్శించిన కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా వారు బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారూ. పరిశీలించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్, తాసిల్దార్ జయంత్, జెడ్పిటిసి లింగారెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గడ్డం చోటు, ఎగుర్ల ప్రశాంత్, భైరినేని రాము తధితరులు ఉన్నారు.

## జమ్మిగడ్డ పరిధిలోని జెకే నగర్ ఇళ్ల సమస్య పరిష్కరించాలని మందముల పరమేశ్వర్ రెడ్డిని కోరిన జేకే నగర్ కాలనీవాసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 4, ( నిజం న్యూస్) కాప్రా సర్కిల్ జమ్మిగడ్డ పరిధిలోని జెకే కాలనీలోని ఇళ్ల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డిని కోరారు. జేకే కాలనీవాసులు మంగళవారం ఉప్పల్‌లో పరమేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసం వద్ద కలిసి వినతిపత్రం అందచేశారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జగన్‌రెడ్డి, రమేష్ వంశరాజ్, వెంకటేష్, నర్సింహులు, భిక్షపతి, జంపన్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ లు ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలి



### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 ( నిజం న్యూస్)పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ (పి ఎస్ ఓ) లు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి ఫిజికల్ ఫిట్నెస్ కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.బుధవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్స్ (పి ఎస్ ఓ) లకు అదనపు ఎస్పి (డర్ ) ఎండి. రియాజ్ హుల్ హక్ ఆధ్వర్యంలో 2వ బ్యాచ్ శిక్షణ కార్యక్రమంప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ వారితో మాట్లాడుతు విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పి ఎస్ ఓ లు ప్రజా ప్రతినిధుల రక్షణార్థం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తన పరిసరాలపై అవగాహన కలిగి ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల పై నిఘా ఉంచాలని విధి నిర్వహణలో నీట్ టర్నోట్ కలిగి ఉండాలన్నారు. ఆయుధాలు ఉపయోగించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని, వాటి వినియోగం పై పట్టు కలిగి ఉండాలని సూచించారు. విధుల్లో ఉన్నప్పుడు విఐపి నీ వదిలి ఉండరాదు అని, సెల్ ఫోన్ మాట్లాడుతూ ఉండ రాదని సూచించారు. పిఎస్ఓ లకు నెలకు ఒకసారి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించాలని, అధునాతన ఆయుధాలపై నిరంతరం శిక్షణ ఇవ్వాలని మరియు ఫిజికల్ ఫిట్నెస్ ట్రైనింగ్ ఇవ్వాలని, ప్రతి ఒక్కరు ఫిజికల్ ఫిట్నెస్ కలిగి దృఢంగా ఉండాలని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, ఆర్ఎస్ఐ శివశంకర్, పి ఎస్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఉప్పల్ శాఖ తో సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 4,( నిజం న్యూస్)భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్లు,కో.కన్వీనర్లు, 10డివిజన్ ల అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులను సమావేశ పరచిన బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల్ మాజి యం.యల్.ఎ. బేతి సుభాష్ రెడ్డి, నియోజకవర్గంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఏ విధంగా నిర్వహిద్దం వాటిపై సూచనలు సలహాలు తీసుకొని ఉప్పల్ లో ప్రతి వినాయక మండపాన్ని దర్శించి సనాతన ధర్మం గురించి ప్రజలకు భక్తులకు అవగాహన కలిపే విధంగా రూట్ మ్యాప్ తయారు చేసుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అసెంబ్లీ కన్వీనర్ రేవల్లి రాజు, కో కన్వీనర్ మారినేని ఫణిందర్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ అరటికాయల వంశీకృష్ణ, ఉప్పల్ శాఖ కమిటీ ,పదవ డివిజన్ అధ్యక్షులు రెడ్డి గారి దేవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు,

# మనస్సు మార్చుకోండి డ్రగ్స్‌ను దూరం పెట్టండి..

## సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులకు గురవుతున్న 15వ వార్డు ప్రజలు

**- కూలిన డ్రైనేజీ గురించి మున్సిపల్ శాఖ అధికారులకు పలుమార్లు వినతిపత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోని అధికారులు**




తొర్రూర్ సెప్టెంబర్ 04(నిజం న్యూస్)తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక 15 వార్డులోని స్థానిక బొడ్రాయి సందున సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.గతంలోఈ సైడ్ కాలువను మున్సిపల్ శాఖ అధికారులు ఒక కాంట్రాక్టు ద్వారా కట్టించడం జరిగింది.15వవార్డుకు చెందిన పలువురు స్థానిక ప్రజలు సంయుక్తంగా మాట్లాడుతూ ఈ కాలువ నిర్మాణంలో నాణ్యతను పాటించకుండా ఆ కాంట్రాక్టర్ కాలువను ఎన్నో లక్షలు వెచ్చించి డ్రైనేజీని సంవత్సరం క్రితం నిర్మించగా ఇట్టి డ్రైనేజీ పూర్తిగా కూలిపోవడంతో ఆ కాలనీలో ఉన్నటువంటి ప్రజలు ఉపయోగించిన మురికి నీరు బయటకు పోకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నామని ఆరోపిస్తున్నారు. అసలే సీజనల్ కాలం ఈ కాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నది కాబట్టి మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెనుక కూలిపోయినటువంటి కాలువను నిర్మించి కాలనీవాసులు ఉపయోగించిన మురికినీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని తెలుపుతూ అదేవిధంగా సరైన సిసి రోడ్డు లేకపోవడంతో స్కూల్ కి వెళ్లే పిల్లలకు వృద్ధులకు ఆ కాలనీ వెంట వెళ్లే బాటసారిలకు మరియు ద్విచక్ర వాహనదారులకు మరియు రైతుల సంబంధించిన ట్రాక్టర్లు ఆ దారి వెంట వెళ్లడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నామని కాల్వ పై రాకపోకల కోసం షాబాద్ బండలను ఏర్పాటు చేసి రాకపోగాలను కొనసాగిస్తున్నామని ఇట్టి విషయంపై మున్సిపల్ శాఖ అధికారులకు మరియు పాలకవర్గానికి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అధికారులు పాలకవర్గం స్పందించకపోవడం సిగ్గుచేటని తెలిపారు. ఇప్పటికైన సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కూలిపోయిన డ్రైనేజీని మరియు సిసి రోడ్డును తక్షణమే నిర్మించాలని పలువురు స్థానిక ప్రజలు అధికారులను కోరుచున్నారు.

## రామగుండం పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడిన రాష్ట్ర మంత్రులందరికీ, ధన్యవాదాలు, అభి వందనాలు తెలిపిన ఎమ్మెల్యే



రామగుండం సెప్టెంబర్ 4,నిజం న్యూస్. రామగుండంలో నూతన 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు, చేస్తున్నట్టు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకి,ప్లాంటు ఏర్పాటుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావుకి,మరియు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు%ం% శాసనసభ్యులకు రామగుండం నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు, అభినందనలు, మర్యాదపూర్వకంగా,తెలిపిన రామగుండం ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజ్ ఠాకూర్.

## పుణ్ణం రాజు మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..



చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 4(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన పుణ్ణం రాజు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి అతని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మెంతుల రమేష్ చేవ్వ వెంకన్న జయేందర్ రెడ్డి జల్లి గ్రామ అధ్యక్షులు బాలు నాయక్ గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజయ్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు కొల విజయ్ వీర భద్రయ్య పుణ్ణం యాకయ్య తదితరులు పాల్గొన్నారు..

## సీసనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రామన్నగూడెం హెల్త్ క్యాంప్ లో డాక్టర్ సూచరిత.**



ఏటూరునాగారం (రామన్నగూడెం) సెప్టెంబర్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సీసనల్ వ్యాధుల నుండి కాపాడుకోవడానికి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సూచరిత అన్నారు. రామన్నగూడెం హెల్త్ క్యాంప్ నిర్వహణలో జ్వర బాధితులను గుర్తించి మందులు అందించారు.అనంతరం డెంగ్యూ, మలేరియా,చికెన్ గున్యా లాంటి వ్యాధుల నుండి కాపాడుకోవడానికి ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమలు దరి చేరవని ,కాచి వేడి చేసిన నీటినే తాగాలని,వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు.ఈ హెల్త్ క్యాంప్ లో గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఆశ వర్కర్లు లావణ్య, కాసీమ ఉన్నారు.

**- పద్ధతి మార్చుకోకపోతే పీడీయాక్టే:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్**



రామగుండం సెప్టెంబర్ 4,నిజం న్యూస్.మంచిర్యాల పోలీస్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నివారణకై అవగాహన సదస్సుఆనంద నిలయం లోని వృద్ధులకు,పిల్లలకు పోలీస్ చేయూత.గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారు ఇకనైనా పద్దతి మార్చుకోవాలని, లేదంటే పీడీయాక్ట్ తప్పదని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి అన్నారు. మంచిర్యాల పట్టణం చున్నం బట్టి వాడ లోని ఆనంద నిలయం ఆశ్రమం లో గంజాయి కేసులో పట్టుబడ్డ నిందితులకు, గంజాయి కి అలవాటైన వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారిలో సత్ప్రవర్తన కలిగించాలని సదుద్దేశంతో వారితో ఆనంద నిలయంలో చెట్లు నాటించడం మరియు ఆశ్రమం ను పరిశుభ్రం గా ఉండేలా వారితో శ్రమ దానం చేయించడం జరుగుతుంది అన్నారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..చిన్న వయసులో చెడు వ్యసనాలకు,గంజాయి కి బానిసలుగా మారిన యువత ను చూస్తే బాధ కలుగుతుందని,వారు కేసులలో ఇరుక్కుని వారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు.యువతను చెడు వ్యాసనాల బారి నుండి కాపాడుటకు పోలీస్ శాఖ తగు చర్యలు తీసుకుంటుందని,ఒక వేళ యవత నడవడికలో మార్పు రానట్లైతే,వారు తమ చెడు వ్యసనాలను కొనసాగించినచో వారి పై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించినారు.మంచిర్యాల జోన్ పరిధిలో గంజాయి రవాణా,అమ్మకాలు జరుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.గంజాయి అమ్మినా,సరఫరా,సాగు చేసినా కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేసి వారి పై నిరంతర నిఘా ఉంచుటకు షీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుంది అని పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు.గంజాయి యుక్తవయస్సులో సేవించి దానికి అలవాటు పడి మీ యొక్క భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు.ఒక్క సారి గంజాయికి,డ్రగ్స్ కి అలవాటు పడితే ఆర్థికంగా నష్ట పోతారని,ఆరోగ్యం చెడి పోతుందని అన్నారు.మాదక ద్రవ్యాలు సేవించి పట్టుబడుతే 6 నెలల వరకు జైలు శిక్ష ఉంటుందని గుర్తు చేశారు.ఒక్క సారి పట్టుబడి జైలుకు వెళ్తే జీవితంలో ప్రభుత్వ,ప్రయివేటు ఉద్యోగాలకు అనర్హులు అవుతారు అని అన్నారు చిన్న,చిన్న మొత్తాల్లో గంజాయిని ప్యాకేట్లుగా మార్చి యువతతో పాటు,చదువుకున్న విద్యార్థులే లక్ష్యంగా చేసుకొని సులభంగా డబ్బు సంపాదించాలనే చెడు ఆలోచనతో కొంతమంది పక్క రాష్ట్రాల నుండి గంజాయిని వివిధ మార్గాల ద్వారా సేకరించి విక్రయాలకు పాల్పడుతున్నారు.ఇట్టి వ్యక్తులపై చట్ట పరంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.అలాగే గంజాయిని సేవించే వారిపై చర్యలు తప్పవని,ఎవరైన గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు,సేవిస్తున్నట్లు సమాచారం వుంటే తక్షణమే పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 8712656597కు,స్థానిక పోలీస్ లకు సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఆనంద నిలయం లోని అనాథ పిల్లలకు,వృద్ధులకు పండ్లు,బట్టలు సీపీ,డీసీపీ ఇతర పోలీస్ అధికారుల చేతుల మీదుగా అందచేయడం జరిగింది.అవగాహనా సదస్సులో మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,మంచిర్యాల జోన్ పరిధిలోని సిఐలు ఎస్సైలు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రామగుండం సెప్టెంబర్ 4 ,నిజం న్యూస్. ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.జిల్లాలోని వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు తెలిపారు .మంగళవారం రోజున రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్,పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ల తో కలిసి ఎల్లంపల్లి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ఎగువ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండలా మారుతుందని, ముంపు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు సామ్యర్థం ఇన్ ఫ్లో,ఔట్ ఫ్లో తీరును పరిశీలించి, ప్రజలను అప్రమత్తం చేస్తూ..అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఎస్ ఆర్ ఎస్ పి,కడెం ప్రాజెక్టుల నుండి పెద్దఎత్తున వరద ప్రవాహం ఎల్లంపల్లి కి రావడంతో 33 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీరామ్ సాగర్ నుంచి వచ్చిన వరదను వచ్చినట్లు కిందికి విడుదల చేస నేపథ్యంలో ఎటువంటి ప్రమాదాలు,ముంపు జరిగే అవకాశం లేదని, అయినప్పటికీ ఆకస్మికంగా భారీ వరదలు ఒకేసారి వచ్చే నేపథ్యంలో ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు వరద వచ్చే నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని,రెవెన్యూ పోలీస్ మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

## రామగుండం పారిశ్రామిక పట్టణానికి,800 మెఘావట్ల విద్యుత్ ప్లాంట్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన,జాతీయ మాల మహానాడు సంఘం



రామగుండం సెప్టెంబర్ 4,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా:రామగుండం పారిశ్రామిక పట్టణానికి,ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క 800 వందల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ప్రకటించడం పట్ల,జాతీయ మాల మహానాడు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.గోదావరిఖని జాతీయ మాలమహానాడు సంఘం ఆధ్వర్యంలో.. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం రామగుండం పట్టణ అధ్యక్షులు మాలెం మధు మాట్లాడుతూ.. రామగుండంకు 800 మేఘా పవర్ ప్లాంట్ ను,రామగుండం పట్టణానికి,ప్రకటిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటన చేయడం,చాలా సంతోషదాయకమని అన్నారు.ఇందుకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు,ఎంపీ గడ్డం వంశీకృష్ణ లకు,దృఢ సంకల్పంతో పట్టు వదలని దీక్షతో 800 వందల మెగావాట్ల పవర్ ప్లాంట్ సాధించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ కు, కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, చరిత్రలో..ఈ రామగుండం నియోజకవర్గ,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, అన్నారు.అలాగే ఇక్కడ ఉన్న రోడ్ల విస్తరణ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,పవర్ అనుసంధాన సంబంధించడ%శీ% వంటి పనులపై ఎమ్మెల్యే శ్రద్ధ వహించడం పట్ల,హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు సంఘం సెక్రెటరీ,కొండ కుమార్,నూకల ముండయ్య,దేవీ, లక్ష్మీ,రమేష్ దాసరి వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి

**-ముప్పుకు గురైన బాల్ని ధర్మారం దళిత కాలనీ బాధితులను పరామర్శలో..**
**-కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ సెప్టెంబర్ 04 నిజం న్యూస్ రాష్ట్రంలో విస్తారంగా కురిసిన వర్షాలకు వరద తీవ్రతతో ముప్పుకు గురైన వరద బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కులవివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లాఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బాల్ని ధర్మారం గ్రామంలో ముప్పుకు గురైన దళిత కాలనీ ఆయన సందర్శించి వరదబాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ వరద తీవ్రతతో ఆకేరు వాగు ఉప్పొంగి సీతారాం తండా, బాల్నిధర్మారం, ఉల్లపల్లి, తేజావత్ తండా, భూక్యతండ, తదితర ప్రాంతాల్లో ప్రజలు ముప్పుకు గురై అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. రాత్రి వేళల్లో ప్రాణాల అరిచేతుల్లో పెట్టుకొని గుట్టల వైపు పరుగులు తీసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా బాల్ని ధర్మారం గ్రామంలో 40 కుటుంబాలు వరద తాకిడికి తడిసి ముద్దగా, అందులో ఆకేరు వాగు పక్కన ఉన్న దళిత కాలనీ 21 కుటుంబాల ప్రజలు ప్రమాదం నుండి బయటపడ్డారన్నారు. వీరంతా సర్వసం కోల్పోయినట్టు బాధితులు మాతో వాపోయారని పేర్కొన్నారు . 10క్వింటాల బియ్యం, నగదు డబ్బులు, 50 సిమెంటు కట్టలు, మొక్కజొన్నలు, మిర్చి, ధాన్యం, శనిక్కాయ, మంచాలు, ఇంట్లో ఉన్న వస్తువులు కోళ్లు, పశువులు, కొట్టుకపోయినట్లు తెలిపారు. ఈ గ్రామంలో రేషన్ డీలర్ బోళ్ల సర్వీస్ 30 బస్తాలు బియ్యం తడిసి ముద్దయినట్లు ఆవేదన చెందారు. అధికారులు ఈ కాలనీ నీ సందర్శించి వారికి జరిగిన నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సూరయ్య, బోళ్ల గోపయ్య, వడ్లకొండ వెంకన్న, వడ్లకొండ మైసయ్య, బొజ్జ మల్లయ్య, సర్వీస్, వడ్లకొండ అనసూయ, రామన్న, గౌనీ ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు



రామగుండం సెప్టెంబర్ 4, నిజం న్యూస్. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్.జీఓవీ.ఐఎన్.నందు రిపోర్ట్ చేయండి మరియు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చెయ్యండిఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీ ఎస్ పీ ఎమ్.వెంకటరమణ ఆదేశాల మేరకు పెద్దపెల్లి లోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు మరియు సిబ్బంది కి సైబర్ నేరాలపై,సైబర్ సెక్యూరిటీ బ్యూరో సీఐ జై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ... విద్యార్థులపై జరుగుతున్న సైబర్ నేరాలు,సైబర్ క్రైమ్స్ క్రెడిట్ కార్డ్స్ రిలేటెడ్ ఫ్రాడ్స్,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్,అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్,ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ,ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి,డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబర్ క్రైమ్.జి ఓ వి.ఐఎన్,సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో,అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ..అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని,తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు,చుట్టూ ప్రక్కల వారికి,మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా హెచ్ టి టి పి ఎస్:// సైబర్ క్రైమ్.జిఓవి.ఐ. ఎన్/ ద్వారా ఫిర్యాదు చేయాలని సిబ్బంది కి సూచించారు.అవగాహన కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ అట్టెం అన్ శంకర్,మరియు ప్రశాంత్,మౌనిక,వెంకటేష్ లు పాల్గొన్నారు.

## మామిడాల బిక్షం దశ దినకర్మలకు హాజరై నివాళులర్పించిన జర్నలిస్ట్ రోశయ్య



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,05: కురవి కురవి మండల కేంద్రంలోని మామిడాల బిక్షం దిశా దినకర్మలకు టియుడబ్ల్యూజె (ఐజేయు) మండల ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య,కురవి మండలం ఎమ్మార్పీఎస్ మిరియాల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ దళిత సీనియర్ నాయకుడు దైద వీరన్న,వడ్లకూడ రమేష్,పుట్టి వీరన్న,కలపాక సైదులు,కనుకంటి జగదీష్,ఆమెడా జగదీష్,ఆమెడా రమేష్ తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

## శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడ్డ కవల పిల్లలను నేయోనేటల్ వాహనంలో ఎంజిఎం కి తరలింపు



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 4: శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్న అప్పుడే పుట్టిన నవజాత కవల పిల్లలను భూపాలపల్లి కేంద్రంలోని వందపడకల ఆసుపత్రి నుండి ఎంజిఎం కి నియోనేటల్ 108 వాహనంలో తీసుకెళ్లిన దృశ్యం. జిల్లా 108 ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ తెలిపిన ప్రకారం.. కోడి నాగమణి వైఫ్ ఆఫ్ విజేందర్ కృష్ణారావుపేట గ్రామం, మహాదేవపూర్ మండలం, పురిటినొప్పులతో భాదపడుతుండగా వంద పడకల హాస్పిటల్ కి రాగా నెలలు నిండక కాన్పు కష్టమై సిజేరియన్ ద్వారా కవల పిల్లలకు మగ పిల్లలు పుట్టడం జరిగింది. వారు నెలలు నిండకుండా పుట్టడం బరువు తక్కువగా ఉండడం, శ్వాసక్రియ ఇబ్బంది ఉండడం వలన వారిని ఎంజీఎం కు 108 నియోనేటల్ అంబులెన్స్ లో ప్రి హాస్పిటల్ కేర్ అందిస్తూ తరలించడం జరిగింది ఇందులో అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి సతీష్ మరియు పైలెట్ విజయ్ పాల్గొన్నారు

## పుణ్ణం రాజు మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్..



చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 4(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన పుణ్ణం రాజు మృతి పట్ల విచారం వ్యక్తం చేసి అతని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు అందించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ పరామర్శించారు ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మెంతుల రమేష్ చేవ్వ వెంకన్న జయేందర్ రెడ్డి జల్లి గ్రామ అధ్యక్షులు బాలు నాయక్ గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజయ్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు కొల విజయ్ వీర భద్రయ్య పుణ్ణం యాకయ్య తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా అడిషనల్ కలెక్టర్ ని కలిసిన టీఎన్జీవో యూనియన్.



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: టి ఎన్జి వో న్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ అదనపు బాధ్యతలు స్వీకరించిన జిల్లా పరిషత్ సీఈవో ఎమ్.సంపత్ రావు మరియు ఓ. దేవరాజు జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధిలోఉద్యోగస్తులందరూ భాగస్వాములు కావాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి శ్రీమతి,మేడి లిచైతన్య , వైస్ ప్రెసిడెంట్స్ ఏ కుమారస్వామి, గద్దం రమాదేవి, ఏటూర్ నాగారం యూనిట్ అధ్యక్షులు శ్రీ ఎం. అనిల్ కుమార్, ములుగు సిటీ యూనిట్ కార్యదర్శి ప్రదీప్, టి ఈశ్వర్ జాయింట్ సెక్రెటరీ, ఏ రాంగోపాల్ స్పోర్ట్స్ సెక్రెటరీ, ఎం రమేష్ జాయింట్ సెక్రెటరీ మరియు కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, శ్రీవాణి బి శ్రావ్య, నిరంజన్ రెడ్డి, నరసయ్య, పరం సింగ్, కోటేశ్వర్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో తో బాధపడుతున్న పాత్రికేయున్ని పరమార్శించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి



మంగపేట సెప్టెంబర్ 04 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన విలేకరి బోడ ప్రవీణ్ గతకొద్ది రోజులుగా అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకొని బుధవారం రోజునా కళావతి వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవ ఆనంద నిలయం ప్రిన్సిపాల్ సిహెచ్ కళావతి మేడం వారింటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. స్వచ్ఛంద సేవసంస్థ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన కళావతి మేడం ఇప్పుడు సేవాకార్యక్రమాలు సేస్తూ కొంత మంది పేదలకు అండగా నిలుస్తుంది.

## వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ...



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,04: కురవి మండలం నళ్ళెల్ల గ్రామం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లలలోకి నీరు వచ్చిన భాదిత కుటుంబాలకు డెస్టినీ ఫౌండేషన్ చైర్మన్ మాలోతు సోను రాజ్ పుథ్ డైరెక్టర్ మాలోతు కిషన్ రాజ్ పుథ్ ల అధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం లు హాజరై 30 మంది వరద బాధితులకు 70 వేల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జడ్పీటిసి అంబటి వీరభద్రం మాట్లాడుతూ..డెస్టినీ ఫౌండేషన్ వారు ఆపదలో ఉన్న కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమం అని ఫౌండేషన్ బాధ్యులను అయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు.నళ్ళెల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి మల్లయ్య.ఉప్పలయ్య.మల్లేశం..తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,**
**- శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీచేయాలి.**

ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109.ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నె%శీ%. 6309842395. 08717-293246.ఏమైనా సంఘటనలు జరిగితే రక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా వెంటనే సమాచారం ఇవ్వండి.అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు.ప్రజలు అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తునందున ప్రయాణాలు చేయవద్దని, వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ, శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువు ల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి, పంపడం జరుగుతుందని, వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న 3 రోజులు అతి భారీవర్షాలు కురువనున్న నేపథ్యంలోప్రజలుఅప్రమత్తంగా ఉండాలని, శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రజలు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని, అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు పనిచేయు విధంగా ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నె%శీ%. 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు



అనుమతించ బడవని తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నారని యంత్రాంగం అన్ని తానై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల జిల్లాలోని అన్ని చెరువులు, వాగులుప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, వాగులు చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిన్నా, పెద్ద చెరువులు, వాగులు నిండుకుని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు, సెల్ఫీలు, ఫోటోల కోసం ప్రజలు వస్తుంటారని, నీటి ప్రవాహం వల్ల ప్రమాదం పొంచి ఉందని, పడిపోయేఅవకాశాలున్నాయని ఎవరూ వెళ్ళొద్దని ఆయన అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అలాగే పశు వులను మేతకు బయటికి వదలొద్దని ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముందస్తు ప్రణాళికలతో చేపట్టిన చర్యలల్లో ప్రభుత్వ యంత్రాంగపు విధులను కలెక్టర్ అభినందించారు. పూర్తిగా వర్షాలు వరదలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇదే పనితీరును కనబరిచాలని అన్నారు. విపత్కర పరిస్థితిల్లో ప్రజలు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు.భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువు కట్టలు మొదలవు వాటిని అధికారులు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారుగోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి.జిల్లా వైద్యాధికారి, సిబ్బంది, ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించాలి. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి.వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

## తుఫాను వరదల వలనకొట్టుకుపోయిన రోడ్లను పరిశీలిస్తున్న భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసం సారయ్య

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్4(నిజం న్యూస్ ) భారతీయ జనతా పార్టీ కొత్తగూడ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో తుఫాను వరదల వలనకొట్టుకుపోయిన రోడ్లను పరిశీలించడం జరిగినది అని జిల్లా కార్యవర్గ సభ్యులు వాసం సారయ్య అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం సమయంలో నర్సంపేట నుండి కొత్తగూడెం వచ్చే రహదారి మార్గంలో ఉన్నటువంటి పాకాల ఏరు ప్రతి సంవత్సరం వర్షాల వలన సుమారు 10 నుండి 15 రోజుల వరకు పొంగిపొర్లడం వలన బస్సు సౌకర్యానికి అంతరాయం కలుగుతుంది అసలే సీజనల్ వ్యాధులు విస్తృతంగా మండల మొత్తాన్ని ఇబ్బంది పెడుతున్న వేళ బ్రిడ్జి సౌకర్యం లేక వాగులు పొంగడం వలన అనేకమంది ప్రజలు కనీసం అంబులెన్స్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు.ఇప్పటికైనా మంత్రి సీతక్క గారు దీనిపై దృష్టి సారించి కొత్తగూడా గంగారం మండలాలకుడబల్ రోడ్డు నిర్మించే విధంగా అదే



విధంగా పాకాల ఏరు వద్ద బ్రిడ్జి నిర్మాణానికిప్రత్యేక కృషి చేయగలరని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## వరదలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-సీపీఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్.**

బయ్యారం:సెప్టెంబర్.04.(నిజం చెపుతాం)బయ్యారం చెరువు లోతట్టు గ్రామాలైన కాచనపల్లి, కిష్టాపురం, మొట్లగూడెం, మూల పోచారం, రామన్నగూడెం కొత్తగూడెం, లింగగిరి, చుంచు బంధం, కోయగూడెం, సుద్దరేవు, కంబాలపల్లి తదితల గ్రామాల రైతుల పంట పొలాలన్నీ గత ఆరు రోజులుగా నీట మునిగి ఉన్నాయని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య కోరారు. ఈరోజు మూలపోచారం, కాచనపల్లి, మొట్లగూడెం, కిష్టాపురం గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలను పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ బయ్యారం మండలంలో వేలాది ఎకరాల పంట భూములు నీట మునిగి ధ్వంసం అయ్యాయని, పందిపంపుల వాగు, ఉమ్మలేరు, అలిగేరు, పాకాల ఏరు పరిసర పంటచేలు కోతకు గురై వందల ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని అన్నారు.ముఖ్యమంత్రి ఎకరానికి పదివేలు పంటనష్టం ప్రకటించారని, ఇప్పటికే ఎకరానికి 20వేలకు పైగా పెట్టుబడి పెట్టిన వరి రైతులకు ఇది ఏమాత్రం సరిపోదని, ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో తిరిగి సమగ్ర పంట నష్ట వివరాలను నమోదు చేయాలని,పంట నష్టం జరిగిన వారందరికీ పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని



ఆయన అన్నారు. గత వారం రోజులుగా వర్షాలు వరదలతో ప్రజలు సతమతమవుతున్నా ఇంతవరకు అధికారులు ఎవరు గ్రామాలకు రాలేదని, పంట నష్టం వివరాలను సేకరించలేదని ఆయన అన్నారు.పంట నష్టం అంచనాను పారదర్శకంగా నమోదు చేయాలని నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందకపోతే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. పంట నష్టాన్ని పరిశీలించిన బృందంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి మాదం శెట్టి నాగేశ్వరరావు, పార్టీ మండల నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, బొమ్మల చిట్టిబాబు లతోపాటు స్థానిక కార్యకర్తలు అలెం వెంకటేశ్వర్లు, చాట్ల రాజు, బొమ్మెల నారాయణ, బచ్చల ఎర్రయ్య, తాటి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాసం కార్యక్రమ వేడుకలు...

ఏటూరునాగారం(కన్నాయిగూడెం)సెప్టెంబర్4 నిజం చెపుతాం న్యూస్: కన్నాయిగూడెం మండలం పరిధిలో. సెక్టార్ పరిధిలో ఉన్న. లక్ష్మీ పూర్,ముప్పనపల్లి అంగన్వాడి కేంద్రంలో. పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో సిడిపిఓ ప్రేమలత ఫోషన్ మాసంలో భాగంగా, అంగన్వాడీ కేంద్రంలో ఉన్న గర్భిణీలు బాలింతలు.కు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు.ప్రతి గర్భిణీ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు వెయ్యి రోజులు. పాటు,ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనతను ఆదిగమించగలరని వివరించారు.కెజిబివి లోని బాలికలందరిని ఉద్దేశించి వారికి అందిస్తున్న రాగిజావా తప్పకుండ తాగాలని సూచించారు. సంపూర్ణత అభియాన్ లోని 6 ఇండికేటర్స్ గురించి చెపుతు 100 శాతం గర్భిణీలకు ద్వారా పోషకహారం అందిస్తామని తెలిపారు పోషణ మాసం కార్యక్రమాల ద్వారా అన్ని గ్రామాలలో ఎడబ్ల్యూసి నుండి నెల వారీగా




పోషకహర అవగాహనా కార్యక్రమంలు చెప్పడతామణి తెలిపారు. ఆరోగ్యాకరమైన మండలంగా చేయడానికి ఆరోగ్య, పంచాయతీ సిబ్బంది ఐసీడీఎస్ సిబ్బంది నీతి ఆరోగ్య వారఅందరము కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవిష్ అంగన్వాడీ టీచర్స్ రజిత,ఖమ్మరునిషా,సూరమ్మ తిరుమల, పార్వతి, అనిత, స్కూల్ టీచర్స్ మదర్స్ పాల్గుగున్నారు

## గుండ్రాతి మడుగు వరద సమస్యలను పరిష్కరించిన వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శేఖర్

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్, 04: కురవి మండలంలోని గుండ్రాతి మడుగు గ్రామంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం కురవి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలోని సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి నిలువ ఉన్న నీటిని గ్రామంలోని మరియు పాఠశాలలోని జెసిబితో తోడి వేయడం జరిగింది.పారిశుద్ధ్య పనులను కాలువలను పరిశీలించి వరద ఎక్కువగా



ఉన్న ప్రాంతాలను పరిశీలించి గ్రామ కార్యదర్శి తో మాట్లాడి గ్రామ ప్రజల పట్ల ముమ్మురంగ ప్రతి సమస్య విషయాల్లో చర్చించి పరిష్కరించడం జరిగింది.అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బందితో వరద నీటితో వచ్చిన గ్రామంలోకి చెత్తచెదారం గ్రామ సిబ్బందితో పరిశుభ్రతంగా ఉండే విధంగా శుభ్రం చేయడం జరిగింది.గ్రామ ప్రజలను సమస్యలు అడిగి వీధిలైట్ల సమస్యలను గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకుని వీధిలైట్ల సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలని కోరారు.అదేవిధంగా చెరువులను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని సమస్యల పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ పంజలా శ్రీధర్,కొత్త వంశీ,పత్తి వెంకటేష్,గ్రామ కార్యదర్శి రాము,యువ నాయకుడు కొలువుల కృష్ణ,దుర్గా నిమ్మ శెట్టి ఈర్ల కృష్ణ,దేవేందర్,అజ్మీర్ రాగం వీరన్న పాల్గొనడం జరిగింది.

## వరదలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయఅధికారులు

బయ్యారం:సెప్టెంబర్. 04.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని గత మూడు రోజుల క్రితం వచ్చిన భారీ వర్షానికి పంట పొలాలు నీటి మునగడంతో వాటిని పరిశీలించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి రాంజీ పంటలను పరిశీలించినట్లు తెలిపారు. బుధవారం ఉప్పలపాడు,బాలాజీ పేట గౌరారం,వెంకట్రాంపురం,పంచాయతీ పరిధిలోని నష్టపోయిన పంటలను పరిశీలించారు.వీరి వెంట మండల



ఇంచార్జ్ ఎంపీడీవో దైవదినం పలు గ్రామాలలో వర్షానికి కూలిపోయిన ఇండ్లను పరిశీలించి వారి పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నష్టపోయిన పంట పొలాలు ఇండ్లు వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు వీరే...

ఏటూరునాగారం(ములుగు)సెప్టెంబర్4 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సెప్టెంబర్ 5 కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఉత్తమసేవలుఅందించినటువంటి ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంఅందించబడుతుందని వారు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలో దరఖాస్తు చేసుకున్నటువంటి ఉపాధ్యాయుల నుండి కమిటీ ఎంపిక చేసినటువంటి 15 మంది ఉపాధ్యాయులకు ఉత్తమఉపాధ్యాయపురస్కారం అందజేయబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఈ జిల్లాలోని అందరూ మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, అన్ని ఉపాధ్యాయ సంఘం జిల్లా బాధ్యులు హాజరు కావలసిందిగాఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు.జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపిక కాబడినటువంటి ఉపాధ్యాయుల లిస్ట్ దీనివెంట జతపరచబడినది.

# అర్ధరాత్రి సమయంలో మహారాష్ట్ర కి అక్రమంగా తరలిస్తున్న 45 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



రామగుండం సెప్టెంబర్ 4, నిజం న్యూస్. రామగుండము కమిషనరేట్ మంచిర్యాల జిల్లా సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రోజు ఉదయం టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్,ఎస్ఐ లచ్చన్న మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది అనుమానాస్పదంగా వెళుతున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేసి, అక్రమంగా మహారాష్ట్ర కి తరలిస్తున్న 45 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ను,వాటిని సరఫరా చేసే టీ ఎస్ 02 యు డీ 4192 నంబర్ గల బొలెరో ట్రాలి ను స్వాధీన పరుచుకొని నిందితున్ని అదుపులోకి తీసుకోవడం జరిగింది.అరెస్ట్ చేసిన నిందితుడి వివరములు:చింతల మోసెస్, తండ్రి పేరు, నారాయణ, వయస్సు.29, కులం.ఎస్ సీ బుడిగజంగాలు,ఓ సీ సీ డ్రైవర్, ఆర్/ఓ.ఎన్టీఆర్ నగర్. మంచిర్యాల.స్వాధీ పరుచుకున్న వాటి వివరములు:పిడిఎస్ రైస్ 40క్వింటాళ్ళు వాటి విలువ సుమారు రూపాయలు 88,000పట్టుబడిన వాహనాన్ని మరియు నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం సీసి నస్పూర్ పోలీస్ స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలి

## - తొర్రూరు ఎస్సై గొలముడి ఉపేందర్

తొర్రూరు సెప్టెంబర్ 04 (నిజం న్యూస్)పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని తొర్రూరు ఎస్సై గొలముడి ఉపేందర్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను ఎస్సై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు కలిసితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి జలాశయాల్లో నిమజ్జనం చేయడం వల్ల కాలుష్యానికి గురై జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు. అనంతరం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడు మర్సకట్ల అనిల్, టీయూడబ్ల్యూజే 143 ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణలో భాగంగా ప్రజలకు ఆహ్వాన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాజేష్, చరణ్, రాజు, సాయి, ఓంజీ, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలను ముందస్తుగా ఆసుపత్రులకు చేరుస్తున్న 102 అమ్మఒడి వాహనాలు.

## - జిల్లా ఈఎంఈ చంద్రశేఖర్.



ములుగు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చాలా చోట్ల వరద నీటితో రోడ్లు తెగిపోయాయి,ఇళ్లలోకి నీరు చేరి దిక్కుతోచని పరిటితుల్లో ఆపన్న హస్తం కోసం చూస్తున్న వారిలో గర్భిణీ స్త్రీలు కూడా ఉన్న ముంపు ప్రాంతాల్లోని గర్భిణీ స్త్రీలు ముందస్తు చర్యల్లో భాగంగా తక్షణమే ఆశ వర్కర్ల సహాయం తో ఆసుపత్రులకు తరలించాలని 102 క్యాప్టెన్ లకు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ చంద్రశేఖర్ ఆదేశించారు.ఈ ఉచిత సురక్షితమైన సేవలను ముంపు ప్రాంత గర్భిణీలు వినియోగించుకోవాలని సూచించారు.ఈ సేవలకు 102 టోల్ ఫ్రీ లేదా9121232224 కి ఫోన్ చేసి సమాచారం అందించిన వాహనాలను అందుబాటులోకి వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో 102 క్యాప్టెన్ లు రాకేష్, సందీప్,ప్రశాంత్ ఉన్నారు.

# సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## - కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ని కోరిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్:



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 4, (నిజం చెపుతాం)సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని బుధవారం ఢిల్లీలో కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ని కోరిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ అలాగే నేషనల్ హ్యాండ్లూం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో(యార్న్ డిపో)ను ఏర్పాటు చేయాలని, ముడి సరుకు ఖర్చుల కారణంగా నేతన్నలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సబ్సిడీని 80% మేరకు పెంచాలని, పావలా వడ్డీకే రుణాలు అందించాలని విజ్ఞప్తి చేసిన బండి సంజయ్. ఈ సందర్భంగా గిరిరాజ్ సింగ్ బండి సంజయ్ అభ్యర్థనలపై సానుకూలంగా స్పందిస్తూ, యార్న్ డిపో ఏర్పాటుతో పాటు పవర్ లూం క్లస్టర్ మంజూరుపై చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇస్తూ, 80% సబ్సిడీ, పావులా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యా సాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలపడం జరిగింది.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

తొర్రూరు సెప్టెంబర్ 04(నిజం న్యూస్) వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కే రవిచంద్రన్ ఆదేశాల మేరకు వాసవి క్లబ్స్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో స్థానిక సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 34 యూనిట్ల బ్లడ్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ గౌరీ శంకర్ మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణమా అవుతుందని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని సూచించారు. క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారోత్సవాల సందర్భంగా, క్లబ్ ఆధ్వర్యంలో ఓం లో ఉన్న అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు ల్యాప్కిన్ పాడ్స్ పుస్తకాలు, అనాధాశ్రమానికి మూడు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేయడం జరిగింది అని తెలిపారు. సాయి మల్టీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్వరూప్ కుమార్ రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తొర్రూర్ అధ్యక్షులు బీజ్జాల అనిల్ కుమార్ , ప్రధాన కార్యదర్శి చౌడవరపు రాము,




వాసవి క్లబ్ సరస్వతి తొర్రూర్ అధ్యక్షులు మచ్చ సోమయ్య వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ కే సి జి ఎఫ్ అన్నపూర్ణ తొర్రూర్ అధ్యక్షులు మచ్చా సురేష్ వాసవి క్లబ్ కపుల్స్ తొర్రూర్ అధ్యక్షులు కొమరవెల్లి లింగమూర్తి వాసవి క్లబ్ వనిత తోరూర్ అధ్యక్షులు దారం గాయత్రి వాసవి క్లబ్ చత్రపతి శివాజీ యూత్ తొర్రూర్ అధ్యక్షులు దాస సాయి తేజ మరియు వివిధ క్లబ్ల పిఎస్ట లు పాల్గొన్నారు.

# హైదారాబాద్ హైడ్రా తరహా తొర్రూరులో కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

## - సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్.



తొర్రూరు సెప్టెంబర్ 04(నిజం న్యూస్)హైదరాబాద్ హైడ్రా తరహాలో మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలో కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇంచార్జ్ జాటోత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక డివిజన్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సురేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో చెరువులు కుంటలను కబ్జా చేసి కట్టుకున్న భవనాలను కూలుస్తూ భూ బకాసురుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున హైడ్రా తరహాలో మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలో కూడా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కబ్జాకు గురైన తొర్రూరు పెద్ద చెరువు అన్నారం రోడ్డులోని దేవుని మాన్యం భూములను పరిరక్షించాలని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు ఈ విషయంపై స్పందించి హైడ్రా తరహా వ్యవస్థను పాలకుర్తి నియోజకవర్గం తో పాటు తొర్రూరు పట్టణ కేంద్రంలో కూడా తీసుకువచ్చి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని అన్నారు. అలాగే వరంగల్ విజయవాడ జాతీయ రహదారి సెంటర్ పాయింట్ నుండి 50 ఫీట్లుగా నిర్ణయిస్తే డిసిసి బ్యాంక్ సమీపంలో ఒక బిల్డింగ్ దగ్గర రెండు ఫీట్ల వెడల్పు తగ్గడంతో మరోచోట బిల్డింగ్ యాజమాన్యాలు కూడా అక్కడ రెండు ఫీట్లు తగ్గింది కదా ఇక్కడ కూడా తగ్గించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ కమిషనర్ స్పందించి పార్టీలకు అతీతంగా సెంటర్ పాయింట్ నుండి 50 ఫీట్లకు ఎక్కడ తగ్గకుండా ఎవరి దగ్గర బేధాలు లేకుండా అందరినీ సమానంగా చూసి 100 ఫీట్ల రోడ్డును ఎవరి ఆంక్షలకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా రోడ్డు పనులు నిర్వహించాలన్నారు. అధికార పార్టీకి చెందిన వారికి ఒకలా సామాన్యులకు మరోలా న్యాయం అనేలా ఉండకూడదని అధికార వ్యవస్థ అందరినీ సమానంగా చూడాలని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తొర్రూరు పెద్ద చెరువు బూములు మరియు అన్నారం రోడ్డు లోని దేవుని మాన్యం భూముల పరిరక్షణ కోసం హైదరాబాద్ హైడ్రా తరహాలో తొర్రూరులో కూడా ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయిన చంద్రంపేట ఉపాద్యాయుడు రవి

## - అంచెలంచలుగా ఎదిగిన కొండికొప్పుల రవి:



సిరిసిల్ల, సెప్టెంబర్ 4(నిజం చెపుతాం )రాజన్న సిరిసిల్ల ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొండికొప్పుల రవి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. కొండికొప్పుల రవి ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కొండికొప్పుల పద్మ రాజమల్లు దంపతులకు జన్మించాడు. రవి తండ్రి రాజమల్లు సుతారి పని, అమ్మ కూలి పని చేస్తూ రవిని కష్ట పడి చదివించారు. తన విద్యాభ్యాసం 8వ తరగతి వరకు స్థానికంగా వున్న గీతా విద్యాలయం పాఠశాలలో చదివిన పై చదువులకు ఆర్థిక స్తోమత లేక స్థానికంగా వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేరారు. 2001లో పదవ తరగతి పూర్తి చేసి స్థానికంగా వున్న ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ 2003లో పూర్తి చేశారు. డిగ్రీ చదువు కోసం 2003లో సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరారు. 2006లో డిగ్రీ పట్టా సాధించారు. అనంతరం బిఎడ్ ప్రవేశ పరీక్ష రాసి ప్రభుత్వ సీట్ సాంధించి కరీంనగర్లోబిఎడ్ పూర్తి చేశారు. 2008లోబిఎడ్ పూర్తి చేసి పీజీ చదువు కోసం ప్రవేశ పరీక్ష రాసి కాకతీయ యూనివర్సిటీలో ఎం.ఎస్సీ గణితంలో సీట్ సాధించారు. అటు విద్యాభ్యాసం చేస్తూనే ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నేతగా చురుకుగా పాల్గొన్నారు. కష్టాన్నే నమ్ముకొని పీజి పూర్తి కాక ముందే డి.ఎస్సీ పరీక్ష రాసి తన 23వ ఏటనే తొలి ప్రయత్నం లోనే స్కూల్ అసిస్టెంట్, గణితం విభాగంలో ఉద్యోగం సాధించి తన సొంత మండలంలోని దాచారం ఉన్నత పాఠశాలలో పోస్టింగ్ పొందారు. అనంతరం బదిలీలలో బాగంగా రహీంఖాన్ పేట ఉన్నత పాఠశాలలో చేరారు. రహీంఖాన్ పేటలో సుదీర్ఘ కాలం పని చేసి గత సంవత్సరం అక్టోబర్ మాసంలో సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలలో చేరారు. ఈ ఉద్యోగ ప్రస్థానంలో ఎంతో మంది విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేశారు. ఇటు ఉపాధ్యాయునిగా బాధ్యతయుతంగా పని చేస్తూనే ఉపాధ్యాయ సంఘ నేతగా చురుకయినా పాత్ర పోషిస్తున్నారు. చంద్రంపేట పాఠశాలలో గ్రామస్థుల సహకారంతో పలు అభి వృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. పలు సామాజిక కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటు తనకు తోసిన సహాయ సహకారాలు అందింస్తున్నారు. మంగళవారం రోజున ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయుల లిస్ట్ లో గణితం విభాగంలో ఉత్తమ ఉపాధ్యాయునిగ ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారిచేతుల మీదుగా అవార్డు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా కొండికొప్పుల రవి తనకి విద్యా బుద్దులు నేర్పి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులు పొన్నాల రాజు, సాన బాబు, తూంకుంట్ల రామలింగారెడ్డి, కంకణాల శ్రీనివాస్, మంజుల, రాంచంద్రం లకు ధన్యవాదములు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల చంద్రంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# జోగాపూర్ పాఠశాలను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్:



చందుర్తి, సెప్టెంబర్ 4, (నిజం చెపుతాం) చందుర్తి మండలం జోగాపూర్ మండల ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వ చీఫ్ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ బుధవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా విప్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల పరిస్థితుల గురించి అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులతో కాసేపు మాట్లాడారు . ఈ సందర్భంగా అదే పాఠశాలలో పని చేస్తున్న పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ విప్ దృష్టికి పాఠశాలల్లోని పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉందని, విద్యా వాలంటీర్ల నియామకం కోసం ప్రభుత్వం నుండి ఆదేశాలు ఇప్పించ వలసిందిగా విజ్ఞప్తి చేయగా విప్ ఆది శ్రీనివాస్ వెంటనే పాఠశాల డైరెక్టర్ నరసింహారెడ్డికి ఫోన్ లో మాట్లాడి జిల్లాలోని ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి తగిన చర్య తీసుకో వాల్సిందిగా సూచించారు. విద్యా కమిషనర్, సానుకూలంగా స్పందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పాఠశాలలో సమస్యలపై వెంటనే సానుకూలంగా స్పందించినందుకు విప్ ఆది శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియ జేశారు.

# అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి ఎ%శీ%సిపిఐ




నర్సంపేట రిపోర్టర్ సెప్టెంబర్ 4(నిజం న్యూస్ )నేలవా లిన ఎ ం ట ల న ు సందర్శించిన ఎం సిపిఐ ( యు ) , ఏఐకేఎఫ్ నాయకులు ....స్థానిక సమస్యలపై "ఎం సి పి ఐ (యు ) పోరుబాట " కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న ఎ ం ట ల న ు సందర్శనార్థం ఈరోజు 4 – 9 – 2024 రోజున నర్సంపేట మండలం ,మాదన్నపేట గ్రామ శివారులోని నేల వా లిన వరి పంటను ఎం సిపిఐ (యు ) , ఏ ఐ కే ఎఫ్ అఖిల భారత రైతు సమైక్య నాయకులు సందర్శించడం జరిగింది .అనంతరం ఎం సిపిఐ ( యు ) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి , రైతు సంఘం జిల్లా నాయకులు కేశెట్టి సదానందం మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల పత్తి మొక్కజొన్న వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు . వేలాది రూపాయలు వెచ్చించి తెచ్చిన మిర్చి నారు వర్షాలకు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోయారని ,వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంటలను సందర్శించి పంట నష్టం అంచనా వేసి , నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని వారు డిమాండ్ చేశారు . నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు అనుమాల రమేష్ , గుర్రం రవి ,దండు సమ్మయ్య ,రైతులు కందికొండ సాంబయ్య , బండ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు .

# మాజీ మంత్రులపై దాడి నీచమైన చర్య



## - బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల, సెప్టెంబర్ 4(నిజం చెపుతాం)మంగళవారం రోజున ఖమ్మం జిల్లా వరద బాధిత ప్రజలను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు బృందం పైన కొందరు కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం చాలా సిగ్గు చేటు అని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలో గల తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు అండగా నిలిస్తే దాడులు చేయడం పిరికిపందల చర్య అని మీరు సాయం చేయరు సహాయం చేసిన వాళ్ళ పైన గూండాఇజమా అని,వరద ప్రాంత బాధితులను ఓదార్చేందుకు పరామర్శించేందుకు ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు తోచిన సహాయ సహకారాలు అందించడానికి వెళ్లడం జరిగిందని ఏ రాజకీయ ఉద్దేశం లేదని వరద బాధితులకు న్యాయం చేయాలని నష్టపోయిన వారికి తగిన పారితోషికం అందించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న వారికి సరియైన సౌకర్యాలు కల్పించలేరని వాతావరణ శాఖ భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉంటాయని హెచ్చరించిన ఈ రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని, వరద బాధిత ప్రాంతాలను అప్రమత్తం చేయలేదని ఈ ప్రమాదాల కారణం ముమ్మాటికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. అలాంటి వరద బాధితులను పరామర్శించే సమయంలో కాంగ్రెస్ గుండాలు హరీష్ రావు గారి బృందం పైన కాంగ్రెస్ గుండాగిరి చేసిందని అలా దాడి చేస్తున్న సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఈ దాడిని తీవ్రంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరపున ఖండిస్తున్నామని అన్నారు.పరిపాలన చేతగాక ప్రతిపక్షం పైన దాడులు సరికాదని దాడి చేసిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ కి ప్రజలలో వస్తున్న ఆదరణ ఓర్వలేక ఇలా దాడులు చేస్తున్నారని రానున్న రోజుల్లో ఇలాంటి దాడులు చేస్తే ప్రతి దాడులు చేయడానికి కూడా భారత రాష్ట్ర సమితి సైనికులు సిద్ధంగా ఉన్నారని ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రజల పైన ప్రజా సమస్యల పైన ఎప్పటికప్పుడు సమీక్షించాలని,వైఫల్యాలను ఎత్తిచూపితే దాడులు సరైనది కాదని ఈ దాడుల పైన రాష్ట్రం ముఖ్యమంత్రి పూర్తి బాధ్యత వహించాలని కోరారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కాంగ్రెస్ కి భంగపాటు తప్పదని ఇట్లాంటి ఘటనలు బిఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని తెలంగాణ ఉద్యమంలో ఇలాంటి సంఘటనలు చాలా చూసామని గుర్తు చేయడం జరిగింది. నష్టపోయిన కుటుంబాలను గుర్తించి వారికి తగిన న్యాయం చేసి నష్టపోయిన వారికి పారితోషికం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు కోడం వెంకటేష్,వావిలాల సాయి,కోడి రోహిత్ సాయి, కొండి నవీన్, బూర్ల శ్రావణ్, కస్తూరి సాయి,అరవింద్, తదితరులు పాల్గొన్నారు .

# వేములవాడలో అన్నదాన సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి



## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
## - స్థలాన్ని పరిశీలించిన విప్, కలెక్టర్

వేములవాడ, సెప్టెంబర్ 4(నిజం చెపుతాం)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో అన్నదానం సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని శివార్చన మండపం వద్ద సత్రం నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ వినోద్ రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడాతు బీసీ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తాను ఇటీవల స్వామి వారి దర్శనం సందర్భంగా చేసిన ప్రకటనలో భాగంగా ఈ రోజు స్థల పరిశీలన చేశామని తెలిపారు. రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బ్రేక్ దర్శనం అమలు చేస్తునామని తెలిపారు. అలాగే భక్తులకు నిత్యం అన్న దానం అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రోజు 15,000 మంది భోజనం చేసేలా భవనాన్ని నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించాలని, ఈ శనివారం లోగా అందజేయాలని అధికారులను ఆదేశించారు..

# ఓల్డ్ మీర్పేట్, కైలాసగిరి బస్తీలలో ఉన్న కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన భూములను కాపాడాలని కలెక్టర్ గౌతమ్ వినతిపత్రం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 4, ( నిజం న్యూస్)బుధవారం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్, కైలాసగిరి బస్తీలలో ఉన్న కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన భూములను స్వాధీనం చేసుకొని కాపాడవలసిందిగా కోరుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ ఓల్డ్ మీర్పేట్ కాలనీకి సంబంధించిన కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన స్థలం 450 గజాలు కబ్జా చేయుటకు ప్రయత్నం జరుగుతున్నందున అట్టి చర్యను నివారించగలరని, ఆ స్థలంలో ప్రహరీ గోడ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నిధులు మంజూరై ఉన్నందున ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఆ యొక్క ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కైలాసగిరి బస్తీలోని కమ్యూనిటీ హాల్ కు సంబంధించి ఉన్నటువంటి స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఆ యొక్క స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టవలసిందిగా కోరడం జరిగింది. ఈ కమ్యూనిటీ హాల్ సంబంధించి గతంలోనే 80 లక్షల రూపాయలు నిధులు మంజూరై ఉన్నాయని తెలిపారు. ఈ రెండు స్థలాలపై తక్షణ చర్యలలో భాగంగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిర్మాణాలు పూర్తి చేసినట్లయితే స్థానిక బస్తీలలోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.

# మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (నిజం న్యూస్)ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి భక్తిని చాటుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారంతెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోమట్టి విగ్రహాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు.వినాయక చవితి పండగ పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రతి సంవత్సరం గణేష్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయక విగ్రహలను ప్రతి జిల్లాకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మన జిల్లా కు కూడ మట్టి వినాయక విగ్రహలను పంపిణీ చేశారన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహలను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు కలుషితం అవుతాయని, అలా కాకుండా మట్టి వినాయక విగ్రహలను ప్రతిష్టించి చెరువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, తెలంగాణ కాలుష్యం నియంత్రణ మండలి సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, సెప్టెంబర్ 4 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరం మండల కేంద్రంలో బుధవారం 96 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను టిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న భోజనం పై ఆమె ఆరా తీశారు. గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రజలకు అంటూ వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు. సంబంధిత వైద్యులు దవాఖానలో అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ మంచే పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీవో శైలజ రెడ్డి, సూపరిండెంట్ అమీర్ సిద్దిఖ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు థా మస్ రెడ్డి, మోతిలాల్ నాయక్, గుత్తి పద్మ పాండు, అనిత ప్రభాకర్ రెడ్డి, మంత్రి రాజేష్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, పిఎసిఎస్ డైరెక్టర్లు కడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య కురుమ, నాయకులు అంబయ్య యాదవ్, పోచారం సుధాకర్ రెడ్డి, నవీన్, ది ద్దల అశోక్ కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, రాయప్ప, దుడ్డు కృష్ణ యాదవ్, దయ్యాల శ్రీను, రవీందర్ నాయక్, సీతారాం నాయక్, ఆంజనేయులు గౌడ్, ఎం. ఎ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- ఎస్సై ఈ రాజేష్



భద్రాచలం సెప్టెంబర్ 4 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారీ వర్షాల కారణంగా ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా బూర్గంపాడు ఎస్సై ఈ రాజేష్ పలు సూచనలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెల్ఫీ ఫొటోస్ కోసంవాగులు,వంకలు,నదులు వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురి కావొద్దు,వరద నీటితో నిండిపోయిన రోడ్లను దాటడానికి ప్రయత్నించవద్దు.వర్షాల కారణంగా రోడ్లు బురదమయంగా మారాయి.వాహనాల టైర్లు జారి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నది.కావున వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాలతో ప్రయాణించాలి.భద్రాచలం వద్ద గోదావరి నది పెరుగుతున్నది కావున పరిసర ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి.మండల యంత్రాంగంసూచనలు మేరకు ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారులకు సహకరించాలి. ఏదైనా ప్రమాదం ఎదురైతే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సహాయ సహకారాలు వినియోగించుకోవాలి. బూర్గంపాడు పోలీస్ శాఖ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుంది.ప్రజల రక్షణ కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసు వారు విధించిన ఆంక్షలును ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని వెల్లడించారు.

# మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 04 నర్సింగాయపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలో నిర్వహిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ పనులు యుద్ధ ప్రాతిపదన పూర్తి చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలలో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోండి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. రూ.23.75 కోట్ల నిధులతో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ ను డిసెంబర్ మాసం చివరిలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు ( నేడే బుధవారం)నర్సింగయపల్లి వద్దా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సందర్శించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆసుపత్రి ప్రాగనంలో సరైన అనుమతులు లేకుండా నిర్మించిన షాపులను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. భవిష్యత్తు ఆసుపత్రి పరిసరాల్లో నీరు చేరడం వంటి ఫిర్యాదులు లేవనత్తకుండా చర్య తీసుకోవాలని సూచించారు. పరిసరాల్లో జె.సి.బి. తో శుభ్రం చేయించాలని సూచించారు.




సెప్టెంబర్ 9వ తేదీన వనపర్తి జిల్లాకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ పర్యటన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్. ఓపి రూమ్. హై మాస్క్ లైట్ ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేయాలని టి . జి. ఎం. ఐ డి సి కార్య నిర్వహణ ఇంజనీర్ జైపాల్ రెడ్డిని ఆదేశించారు.

# ప్రభుత్వ భూమి,చెరువు శిఖం,కాలువల పక్కన ఉన్న లే ఔట్ లు అనుమతించబడవు:జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 04 బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి లే ఔట్ కమిటీ సమావేశమై టి.జి. బిపాస్ ద్వారా వచ్చిన (4)లే అవుట్ దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ లే అవుట్ కు వెళ్ళే అప్రోచ్ రోడ్డు, లే అవుట్ లోపల ఉన్న రోడ్లు ప్రభుత్వానికి గిఫ్ట్ డీడ్ ముందే చేయాలని అదేవిధంగా 10 శాతం స్థలం ప్రభుత్వానికి మార్టీగేజ్ చేసి ప్రహరీ నిర్మించాలని, అందులో మొక్కలు పెంచాలని సూచించారు. లే అవుట్ లో డ్రెయినేజీ, నిబంధనల మేరకు రోడ్లు, విద్యుత్, తాగు నీటి వసతి ఉండాలని సూచించారు. లే అవుట్ ప్రతిపాదనలు కమిటీ ముందు రాకముందే అదనపు కలక్టర్ రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, రోడ్లు భవనాలు, విద్యుత్ శాఖ అధికారులు కలిసి సైట్ ఇన్స్పెక్షన్ చేయాలని సూచించారు. చెరువు శిఖం భూమి, బఫర్ ఏరియా, ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూమిలో ఉంటే ముందే గుర్తించి లే ఔట్ తిరస్కరించాలని సూచించారు. నేడు 4 లేఔట్ లు కమిటీ ముందుకు ఆమోదానికి తీసుకురాగా పరిశీలించి ఒక డ్రాఫ్ట్ లేఔట్ ను ఆమోదించి మరో లే ఔట్ ను షరతులతో ఆమోదించారు. మిగిలిన రెండు లేఅవుట్లు వివిధ కారణాలతో పెండింగ్ లో



పెట్టారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఇరిగేషన్ ఈ. ఈ మధుసూదన్, రోడ్లు భవనాల డి. ఈ సీతారామ స్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, విద్యుత్ శాఖ ఈ.ఈ, సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ డేల్ స్కూల్ బస్సుకు ప్రమాదం జరిగాకే తనిఖీలా..?

## - ఆర్టీవో అధికారులు ఇన్ని రోజులు మొద్దు నిద్రలో ఉన్నారా?
## - ఆర్టీవో అధికారులు ఇన్ని రోజులు సిల్వర్ డేల్ స్కూల్ పై ఉదాసీనత చూపారా?
## - ఆర్టీవో అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

చేవెళ్ల, సెప్టెంబర్ 05 (నిజం న్యూస్) : పాఠశాల విద్యార్థులతో వెళ్తున్న చేవెళ్ల మండల కేంద్రంలోని సిల్వర్ డేల్ స్కూల్ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పిన ఘటన మండల పరిధిలోని ఇక్కారెడ్డి గూడ గ్రామ సమీపంలో మంగళవారం చోటుచేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. స్కూల్ యాజమాన్యం ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ, పరిమితికి మించి విద్యార్థులను బస్సులో ఎక్కించుకోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని, సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యంకు ఫీజులపై ఉన్న శ్రద్ధ పిల్లల భద్రతపైన లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘటన స్థలంలోనే నిరసన తెలిపారు. స్కూల్ బస్సు ప్రమాదానికి గురైన విషయం, విద్యార్థుల తల్లిదండ్రులు ఘటన స్థలం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో మొద్దు నిద్ర వీడి ఆర్టీఏ అధికారులు ఘటన స్థలానికి ఉరుకులు పరుగులతో వెళ్లారు. అంతకముందే సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సహాయంతో బస్సును పైకి లాగి పోలీసు స్టేషన్ కు తరలించారు. ఆ విషయం తెలుసుకున్న ఆర్టీఏ అధికారులు పోలీసు స్టేషన్ కు వెళ్లి, అప్పుడు తనిఖీలు చేపట్టి ఆ స్కూల్ బస్సుకు ఫిట్నెస్ లేదని తేల్చి సీజ్ చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల బస్సుల ఫిట్నెస్ ను పట్టించుకునే నాథుడే కారువయ్యాడని ఈ ప్రమాదంతోనే తేటతెల్లమవుతుందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. లేదా మనవారేలే అని సిల్వర్ డేల్ స్కూల్ పై ఆర్టీఏ అధికారులు ఉదాసీనత చూపారు కాబోలని విద్యార్థుల తల్లిదండ్రులు చర్చించుకుంటున్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పాఠశాల బస్సుల ఫిట్నెస్ పై అధికారులు దృష్టి పెట్టాల్సింది పోయి స్కూల్ బస్సుకు ప్రమాదం జరిగాక, విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా నిర్వహిస్తే సమాచారం అందుకుని వచ్చి తనిఖీలు



చేపట్టి బస్సును సీజ్ చేయడంపై ఆర్టీఏ అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదని నిదర్శనమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. సిల్వర్ డేల్ స్కూల్ యాజమాన్యం కూడా బస్సుల ఫిట్నెస్ లపై మేల్కొనాల్సిన అవసరం ఎంతైనా ఉన్న ఫిట్నెస్ చేయిస్తే డబ్బులు ఖర్చు అవుతాయని కక్కుర్తి పడి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందనడంలో అతిశయోక్తి లేదు. ఇలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారుల తీరుపై, ప్రమాదాలు జరగకుండా మేల్కొనాల్సిన అవసరం ఎంతైనా ఉన్న నిర్లక్ష్యం వహించిన స్కూల్ యాజమాన్యం తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పిల్లలకు ఎలాంటి ప్రమాదం జరిగిన స్కూల్ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరిస్తున్నారు.

### ప్రమాదం జరిగిన బస్సును సీజ్ చేశాం...

ప్రమాదం జరిగిన సిల్వర్ డేల్ స్కూల్ బస్సుకు ఫిట్నెస్ లేదని తేలడంతో సీజ్ చేశాం. స్కూల్ కు సంబంధించిన మిగతా బస్సులకు స్కూల్ యాజమాన్యం బుధవారం ఫిట్నెస్ చేయించారు. పాఠశాల ప్రారంభం మొదట్లోనే స్కూల్ బస్సులకు ఫిట్నెస్ చేయించాలని యాజమాన్యానికి తెలిపినాం. మేము అంతగా గమనించలేదు. ఇన్ని రోజులు ఫిట్నెస్ చేయించుకోకుండా స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వహించారు. మళ్లీ ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. ఫిట్నెస్ లేకుండా స్కూల్ బస్సులు నడిపితే చర్యలు తప్పవని అన్నారు.

**- సునీతా రెడ్డి, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్, రంగారెడ్డి జిల్లా**

# గుంతలు పూడ్చండి సారూ!





## - రహదారిపై గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
## - పట్టించుకోని అధికారులు

నిత్య వందలాది వాహనాలు ప్రయాణించే ప్రధాన రహదారి గుంతలతో అధ్వాన్నంగా తయారైంది.అడుగుకో గుంత ఏర్పడడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.. అనేకమంది తీవ్ర గాయాలపాలైన సందర్భాలు లేకపోలేదు... వివరాల్లోకి వెళితే చర్ల మండలం కేశవాపురం పంచాయతీ పరిధిలోని గుంపెన గూడెం సమీపంలోని భద్రాచలం,చర్ల ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి.. దీంతో ప్రయాణికులు, ప్రజలు, వాహనదారులు నానా ఇబ్బందులూ ఎదుర్కొంటున్నారు.సంబధిత అధికారులు సైతం ప్రయాణించేది సైతం ఈ దారిగుండనే అయినా ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదు... ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలతో అధ్వాన్నంగా ఉన్న రహదారిపై మరమ్మతులు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు..

# రెడ్డి మల్ల పార్వతికి డాక్టరేట్ ప్రధానం




మహేశ్వరం, సెప్టెంబర్ 4 నిజం, న్యూస్ ప్రతినిధి: ప్రముఖ సంఘ సేవకురాలు, దళిత సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రెడ్డి మల్ల పార్వతి కి డాక్టరేట్ ను ప్రధానం చేశారు. అంతర్జాతీయ గాడ్ సన్ హెూలీ స్పిరిట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నగరంలోని సూర్య లోక్ కాంప్లెక్స్ లో ఆమెకు ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. సోమవారం ఆమె జన్మదినం సందర్భంగా డాక్టరేట్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాకు ఈ గౌరవ డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని నాకు కొండంత బలాన్ని చేకూర్చిందని ఆమె తెలిపారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో సమాజ సేవలో పాలు పంచుకుంటానని ఆమె అన్నారు. మానవసేవయే మాధవ సేవగా భావించి నేను సంఘ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నానని ఆమె చెప్పారు. నేను కాంటెస్టెడ్ ఎంపీగా, ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. నేను చేస్తున్న సేవలను గుర్తించి గాడ్ సన్ హెూలీ స్పిరిట్ మినిస్ట్రీస్ సంస్థ గుర్తించి అవార్డు ను ప్రధానం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు ఆమె తెలిపారు. మునుముందు మరెన్నో సంఘసేవ కార్యక్రమాలను చేపడతానని ఆమె తెలిపారు.

# మతిస్థిమితం లేని బాలిక అదృశ్యం



చేవెళ్ల, సెప్టెంబర్ 04 (నిజం న్యూస్) :మతిస్థిమితం సరిగ్గా లేని ఫిట్స్ వచ్చే బాలిక అదృశ్యమైన సంఘటన బుధవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన దస్తగిరి చెల్లెలు ఫారీదా బేగమ్(16) రోజు మాదిరిగానే మంగళవారం రాత్రి తిని పడుకుంది. అప్పుడప్పుడు ఫిట్స్ రావడంతో మతిస్థిమితం సరిగ్గా లేని తన చెల్లెలు ఒక్కతే బెడ్రూంలో పడుకుందని అర్ధరాత్రి సుమారు 12.30 సమయంలో దస్తగిరి మేల్కొని చూడగా కనిపించలేదు. దాంతో చుట్టుపక్కల, బంధువులు ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో దస్తగిరి బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నామని సీఐ తెలిపారు. ఎవరికైనా అచూకీ తెలిస్తే చేవెళ్ల పోలీస్ స్టేషన్కు సమాచారమివ్వాలని సీఐ శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# రాష్ట్ర ఉపాధ్యక్షురాలు,నేతల రత్నమని చనిపోవడం సఖి జాతీయ మహిళా మండలికి తీరనిలోటు

## - నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ



భద్రాచలం సెప్టెంబర్ 4 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సఖి జాతీయ మహిళా మండలి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, నేతల రత్నమ ణి అమ్మ అకాల మరణం పొందినారు.అమ్మ సంవత్సర కాలంలో వారి బస్తీలో ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగించారు మన సఖి జాతీయ మహిళా మండలి ద్వారా.ఈరోజు వెళ్తే మూడు రోజుల నుండి మన సఖీలో చేరిన సభ్యులందరూ ఆమె దగ్గరే ఉండి కన్నీటిపర్వంతో అయినా పరిస్థితిని చూస్తే కడుపు తరుక్కుపోతుంది.సఖి జాతీయ మహిళా మండలి ద్వారా సేవా కార్యక్రమాలు చేయించి ఆ బస్తీలో అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు అమ్మ నేతల రత్నమనినేతల రత్నమని అమ్మ కోసం మూడు రోజుల నుండి ఆ బస్తీ వాళ్లు ఇంటిని విడవకుండా ఆ విధంగా ఆమె చేసిన సేవా కార్యక్రమాలు తలుచుకుంటూ నీ పెద్దకొడుకు సత్యనారాయణ వచ్చారు లే అమ్మ లే అమ్మ అని కంటతడి పెడుతుంటే హృదయము తరించుకుపోతుంది. మనిషి పోయినా ఆమె కీర్తి అనే శరీరం మన అందరిలో బ్రతికే ఉందని తెలియజేస్తున్నానుఈ కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షురాలు మంగాదేవి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంధ్య, ప్రేమలత తదితర సోదరీమణులందరూ పాల్గొనడం జరిగింది.

# పాఠశాలలకు ఒక పూట బడి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




భద్రాచలం సెప్టెంబర్ 4 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కొత్తగూడెం:గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు ఒక పూట బడి నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బుధవారం అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు,పాఠశాలల యాజమాన్యాల ప్రధానోపాధ్యా యులు బుధవారం మధ్యాహ్నం నుంచి పాఠశాలలకు సెలవు ప్రకటించాలని తెలియజేసారు.

# మణుగూరు మునగడానికి చెరువుల ఆక్రమనే కారణం లింగాల వెంకట్



భద్రాచలం సెప్టెంబర్ 4 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మణుగూరు పట్టణంలో వరద బీభత్సానికి కారణం స్థానికంగా ఉన్న చెరువులను ఆక్రమించి భవనముల నిర్మాణం చేపట్టడం స్థానికంగా రాజీవ్ గాంధీ నగర్ కు సంబంధించిన కాసినకుంట చెరువును ఆక్రమించి పెద్దపెద్ద భవనములో నిర్మించారు అందువలన వర్షపు నీరు ఎటు వెళ్లలేని పరిస్థితి ఈ పరిస్థితిలో ఇండ్ల పైకి వరద నీరు వచ్చి చేరింది దయచేసి చెరువులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని ఇండ్లు కట్టుకున్న ఆ యొక్క ఇండ్లను తక్షణమే తొలగించి వరదల నుంచి విముక్తుల్ని చేయమని లింగాల వెంకట్ 14 టైర్ లారీ ఓనర్ కోరారు.

